# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 07-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:139 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### అద్దె భవనాలకు స్వస్తి..

ప్రస్తుతం ఢిల్లీలో పలు కీలక మంత్రిత్వ శాఖలు దశాబ్దాల క్రితం నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్ వంటి పాత భవనాల్లో, మరికొన్ని అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "వివిధ కార్యాలయాలు చెల్లాచెదురుగా ఉండటంతో దాదాపు 8,000 నుంచి 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు పనుల నిమిత్తం రోజూ ప్రయాణించాల్సి వస్తోంది.






## బీసీ రిజర్వేషన్లను ఆమోదించేంత వరకు మా పోరాటం

# కొనసాగుతుంది

- అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ ఒత్తిడి తెచ్చారనేది మా అనుమానం
- తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయన్న రేవంత్
- రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని విమర్శ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### యావత్ దేశం తెలంగాణ వైపు చూస్తోంది



న్యూఢిల్లీ,ఆగస్టు06,(నిజం చెపుతాం)రాహుల్ గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ బిల్లు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును అసెంబ్లీలో పాస్ చేశామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో కులగణన జరిగిందని అన్నారు.

దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో ప్రసంగిస్తూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయని రేవంత్ అన్నారు. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఆమె అపాయింట్‌మెంట్ కోరామని...

ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ పోరుబాట కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా శాసనసభలో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదముద్ర వేయాలని డిమాండ్ చేశారు. "రాబోవు రోజుల్లో దేశవ్యాప్తంగా చేపట్టే జనగణనలో కులగణన తెలంగాణ నమూనా దేశానికి ఆదర్శంగా, రోల్ మాడల్ గా నిలుస్తుందని, ఫిబ్రవరి 4, 2024 రోజున ప్రారంభించి సరిగ్గా ఏడాది కాలంలో 4 ఫిబ్రవరి 2025 నాటికి సర్వే పూర్తి చేసి రిజర్వేషన్లు కల్పిస్తూ పరిష్కార మార్గం చూపించామని అన్నారు. ఆ రిజర్వేషన్లను సాధించుకోవడానికే సడక్ నుంచి సంసద్ వరకు వచ్చామని, యావత్ దేశం ఇప్పుడు తెలంగాణ వైపు చూస్తోందన్నారు. వందేళ్లలో ఇలాంటి ప్రక్రియ చేపట్టలేదు. రాష్ట్రాలను పాలించిన దాదాపు మూడు వందల మంది ముఖ్యమంత్రులు ఎవరూ చేయలేని సాహసం తెలంగాణ మంత్రిమండలి విజయవంతంగా పూర్తి చేసిందన్నారు.తెలంగాణ శాసనసభ చేసిన బిల్లులు, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్ గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి చేరి నాలుగు నెలలైనా ఆమోదముద్ర పడలేదని, ఆ నేపథ్యంలోనే చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సంకల్పించిన బీసీ రిజర్వేషన్లకు వివిధ రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది పార్లమెంట్ సభ్యులు మద్దతుగా నిలబడ్డారన్నారు.

## కాంగ్రెస్ ధర్నా బీసీల కోసం కాదు...
# ముస్లింల కోసం

### బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా

- కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పిందన్న బండి సంజయ్
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర చేస్తోందని మండిపాటు
- ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోంది
- కేంద్ర మంత్రి బండి సంజయ్



హైదరాబాద్,ఆగస్టు06,(నిజం చెపుతాం)బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నాపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చేస్తున్న ధర్నా బీసీల కోసం కాదని... ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బండి సంజయ్ అన్నారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ కు బీసీలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు 5 శాతం పెంచి, ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర కాంగ్రెస్ చేస్తోందని సంజయ్ మండిపడ్డారు.

## చైనా పర్యటనకు
# ప్రధాని మోదీ

### ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో తియాంజిన్‌లో శిఖరాగ్ర సమావేశం

- షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సదస్సులో పాల్గొనేందుకు మోదీ చైనా పర్యటన
- సరిహద్దు గస్తీపై ఒప్పందం తర్వాత మెరుగైన సంబంధాలు
- ఇటీవలే చైనాలో పర్యటించిన రాజ్‌నాథ్, జైశంకర్, అజిత్ డోభాల్
- నాలుగేళ్లుగా నెలకొన్న ప్రతిష్టంభనకు తెర!



భారత్, చైనా సంబంధాలలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. గల్వాన్ లోయ ఘర్షణల అనంతరం తొలిసారిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. చైనాలోని తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీలలో జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన వెళ్లనున్నారు. 2020లో గల్వాన్‌లో ఇరు దేశాల సైనికుల మధ్య జరిగిన ఘర్షణల తర్వాత ద్వైపాక్షిక సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల తర్వాత ప్రధాని మోదీ చైనాలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.త నాలుగేళ్లుగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న సైనిక ప్రతిష్టంభనకు తెరదించుతూ, సుమారు 3500 కిలోమీటర్ల సరిహద్దులో గస్తీ నిర్వహణపై ఇరు దేశాలు ఇటీవల ఒక ఒప్పందానికి వచ్చాయి.

## ఢిల్లీలో కొత్త
# పరిపాలనా సౌధం

### - 'కర్తవ్య భవన్'ను ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్తవ్య భవన్-03'ను ప్రారంభించిన ప్రధాని మోదీ
- ఏటా అద్దెల రూపంలో చెల్లిస్తున్న రూ. 1,500 కోట్లు ఆదా అవుతుందని వెల్లడి
- ఒకేచోటకు ఏడు కీలక మంత్రిత్వ శాఖల తరలింపుతో సమన్వయం సులభతరం
- అత్యాధునిక భద్రత, పర్యావరణ హిత ఫీచర్లతో భవనం నిర్మాణం



దేశ రాజధాని ఢిల్లీలో పరిపాలనా సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. చెల్లాచెదురుగా ఉన్న మంత్రిత్వ శాఖలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెస్తూ, సెంట్రల్ విస్టా పునరాభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన 'కర్తవ్య భవన్-03'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కొత్త సమీకృత పరిపాలనా సముదాయం వల్ల ప్రభుత్వానికి ఏటా అద్దెల రూపంలో ఖర్చయ్యే రూ. 1,500 కోట్ల ప్రజాధనం ఆదా అవుతుందని స్పష్టం చేశారు. అద్దె భవనాలకు స్వస్తి.. పెరగనున్న సామర్థ్యంప్రస్తుతం ఢిల్లీలో పలు కీలక మంత్రిత్వ శాఖలు దశాబ్దాల క్రితం నిర్మించిన శాస్త్రి భవన్, కృషి భవన్, ఉద్యోగ్ భవన్ వంటి పాత భవనాల్లో, మరికొన్ని అద్దె భవనాల్లో పనిచేస్తున్నాయని ప్రధాని గుర్తుచేశారు. "వివిధ కార్యాలయాలు చెల్లాచెదురుగా ఉండటంతో దాదాపు 8,000 నుంచి 10,000 మంది ప్రభుత్వ ఉద్యోగులు పనుల నిమిత్తం రోజూ ప్రయాణించాల్సి వస్తోంది. ఇది ట్రాఫిక్ రద్దీకి, ఇంధన ఖర్చులకు కారణమవడమే కాకుండా, పని సామర్థ్యాన్ని కూడా తగ్గిస్తోంది. కర్తవ్య భవన్ నిర్మాణంతో ఈ సమస్యకు పరిష్కారం లభించింది" అని ప్రధాని వివరించారు. ఈ కొత్త భవనం ప్రజానుకూలం, పర్యావరణ అనుకూలం అని ఆయన అభివర్ణించారు.కర్తవ్య పథ్‌లో నిర్మించిన ఈ భవనంతో పాలనలో వేగం, మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయం పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. సుమారు 1.5 లక్షల చదరపు మీటర్ల విస్తీర్ణంలో, రెండు బేస్‌మెంట్లు, ఏడు అంతస్తులతో (గ్రౌండ్ ౦ 6) ఈ భవనాన్ని నిర్మించారు. ఇందులో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, విదేశీ వ్యవహారాలు, గ్రామీణాభివృద్ధి, ఎంఎస్ఎంఈ, సిబ్బంది-శిక్షణ పెట్రోలియం-సహజ వాయువు, ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయాలు కొలువుదీరనున్నాయి.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న
# ఉపరితల ఆవర్తనం

### తెలంగాణకు భారీ వర్ష సూచన

- నేడు, రేపు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు
- ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



హైదరాబాద్,ఆగస్టు06,(నిజం చెపుతాం) రుతుపవన ద్రోణి, బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. పలు జిల్లాలు భారీ వర్షాలతో తడిసి ముద్దవుతున్నాయి. అనేక చోట్ల కుంభవృష్టి కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.ఈ క్రమంలో తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ రోజు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, నాగర్ కర్నూల్, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, ములుగు, సూర్యాపేట, జనగాం, పెద్దపల్లి, కరీంనగర్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మంచిర్యాల, మహబూబ్ నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది.

## కాళేశ్వరంపై నివేదిక
# తప్పులతడక

### కాళేశ్వరంపై విచారణ కమిటీ నివేదికపై మాధవరం విమర్శలు

- కేసీఆర్, హరీశ్ లను అప్రదిష్టపాలు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మండిపాటు
- రెండు పిల్లర్లు కుంగిపోతే కాంగ్రెస్ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని విమర్శ



02

## కన్న కూతురిపై
# హత్యాచారం..

### కామాంధుడికి ఉరిశిక్ష

- బెంగాల్‌లో దారుణం: బాలికపై తండ్రి అఘాయిత్యం.. ఉరితీయాలని కోర్టు ఆదేశం
- పశ్చిమ బెంగాల్ అసన్‌సోల్ పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు
- ఘటన జరిగిన 15 నెలల్లోనే విచారణ పూర్తి చేసి శిక్ష ఖరారు



02

# ఆచార్య కొత్త పల్లి జయశంకర్ జయంతి వేడుకలు

డిండి ఆగస్టు 06, నిజంచెపుతాం: డిండి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయములో ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి పురస్కరించుకొని ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. తహసిల్దార్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమములో చురుకైనా పాత్ర పోషించిన మహోన్నత అంటరానితనం సామాజిక వివక్షకు దర్శకుడు మరియు అన్ని వర్గాలకు సమానవాట కోసం సామాజిక న్యాయం కోసం తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ ఆయన అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ సిబ్బంది, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. పి వెంకన్న మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శివానందం, జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్,వివిధ గ్రామ పంచాయతి కార్యదర్శులు, ఉపాధి హామీ టెక్నీకల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్ కం అకౌంటెంట్ అసిస్టెంట్ పొలం సురేష్ శివాజీ, అజయ్, వెంకటయ్య, రామస్వామి, మైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





# చిన్నారులకు నులిపురుగుల నివారణ చర్యలు తీసుకోవాలి

**- 1-19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని**
**- డాక్టర్ విజయ్ కుమార్**

మోటకొండూరు: ఆగస్టు 06(నిజం చెపుతాం)మోటకొండూరు మండల పరిధిలో చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విజయ్,ఎంపీడీవో ఆఫీస్ సూపర్డెంట్ యశోద, ఇన్చార్జి ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి అన్నారు. బుధవారం రోజు మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మండల టాస్క్ ఫోర్స్ సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మోటకొండూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో 2,953 మంది చిన్నారులు ఉన్నారన్నారు. ఈనెల 11న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు




వేయాలని,దీనికి అందరి సహకారం అందజేయాలని మండల పరిధిలో అందరి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఇ.ఓ నరసింహ,సూపర్వైజర్ అంజుమ్,ఫార్మసిస్ట్ జగదీష్ ఆరోగ్య కార్యకర్తలు ధనమ్మ యాకయ్య,అంగన్వాడి టీచర్ రాణి,వైద్య సిబ్బంది తదితర ఆశాలు పాల్గొన్నారు.

# నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలి

**- బింగి శ్రీనివాస్ నేత**



రాజపేట,ఆగష్టు 6(నిజంచెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని యాదాద్రి జిల్లా పద్మశాలి జిల్లా ఉపాధ్యక్షుడు,చల్లూరు తాజా మాజీ ఉపసర్పంచ్ బింగి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్లు,మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్న మాదిరిగానే తెలంగాణ రాష్ట్రంలోని చేనేత మగ్గాలకు, మర మగ్గాలకు ఉచిత విద్యుత్ ఇచ్చి నేతన్నలను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని బీజేపీ చేనేత సెల్ ఆధ్వర్యంలో గురువారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిర్వహించే సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నందున నేతన్నలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరంలక్ష్మిపతి, పెంట రామకృష్ణ, దశరథ, ఘనపురం భావానందం,రాములు,సిద్దులు, నాగభూషణం,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్,గద్దర్‌ల జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి..

**- బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్**

రాజపేట,ఆగష్టు 6(నిజంచెపుతాం) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన తొలి, మలి దశ ఉద్యమాల్లో క్రియాశీల భూమిక పోషించి తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచిన మహనీయులు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి మరియు ప్రజా యుద్ధనౌక గద్దర్ ద్వితీయ వర్ధంతిలను పురస్కరించుకొని బుధవారం రాజపేట మండల కేంద్రంలో గాంధీ కూడలిలో అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆ మానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అంకిత భావంతో పని చేసి తెలంగాణ సమాజాన్ని చైతన్య పరచడంలో క్రియాశీల పాత్ర పోషించిన మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కోసమే తమ జీవితాలను అర్పించిన మహనీయుల జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్, గద్దర్




ల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణ సమాజం మరిన్ని పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఎన్ ఫౌండర్ ఎర్ర గోకుల నాగార్జున,మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా నాయకులు బొంగోని ఉప్పలయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల నాయకులు జూకంటి బాలస్వామి,బొడ్డు భాస్కర్,మండల కాంగ్రెస్ నేత బూరుగు రమేష్ గౌడ్,బీజేపీ నాయకులు గణేష్ నాయక్,బీసీ యువజన సంఘం నేత బూరుగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామ్ సొసైటీ ఆధ్వర్యంలో మరణించిన కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు ఆగస్టు 6 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని జంగిటి మల్లేష్ వాళ్ళ తండ్రి జంగిటి ఓదాయ్య అనారోగ్యకారంగా కారణంగా చనిపోవడం జరిగింది. ఇట్టి విషయమై శ్రీరామ్ సొసైటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో అధ్యక్షులు కొరుటూరు సిద్ధి లింగం,ఉపాధ్యక్షులు జూకంటి సిద్దులు,కోశాధికారి దూడల ప్రవీణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఏలగల శివుడు,సభ్యులు కొరుటూరి భాస్కర్,జూల శ్రీకాంత్,కటుకూరి బాలరాజు,జంగిలిపురం ం ి క ం వ ా ం , క ొ ం ం ట ా ం ం ప్రశాంత్,కుమార్,కొరుటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం

ఆలేరు ఆగస్టు 6 (నిజం చెపుతాం) జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 7న ఆలేరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇట్టి మొక్కలు నాటే పనులు చేపట్టబడుతాయి. అందువల్ల మండలంలోని మహిళా సంఘాల సభ్యులు,ప్రజాప్రతినిధులు,యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎం.పీ.డి.ఓ సత్య ఆంజనేయ ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు.


# నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు06, (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు ధాత్రిక్ విటలయ్య అకాల మరణం చింతిస్తూ ఆయన భౌతిక గాయం పై పూలమాలలు వేస్తూ ఆయన నిత్యం ఆప్యాయంగా గ్రామ ప్రజలను పెద్దలను పలకరిస్తూ ఉండేవారని,గ్రామంలో చేసిన సేవలు రాజకీయంగా చేసిన పనులను గుర్తు చేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మాజీ నల్గొండ డిసిసిబి డైరెక్టర్ ఏర్పుల సుదర్శన్,సంస్థాన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సింగం కృష్ణ,కాంగ్రెస్ నాయకులు బద్దుల యాదగిరి,వలిగొండ మాధవులు,అంతటి స్వామి గౌడ్,సామాజిక ఉద్యమకారుడు ఉప్పల ఆంజనేయులు,తదితరులు,పాల్గొన్నారు.



# ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.





శేరిలింగంపల్లి ఆగష్టు 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన జయశంకర్ సార్ మహానీయుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి, మలిదశ ఉద్యమాల్లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా కొట్లాడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, గోవింద్ చారీ, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్ గుప్త, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శేఖర్, రమణ, శ్రీనివాస్, సుభాష్ రాథోడ్, కుటుంబరావు, నర్సింహా, సత్యనారాయణ, మహేష్ చారీ, అశోక్, మహేందర్ సింగ్, నవీన్, నరేందర్, సుధాకర్ చారీ, వెంకట్ రాములు, సుగుణరావు, మోహన్ రావు, కుమార్ మహిళలు కళ్యాణి, లక్ష్మి, ఫాతిమ తదితరులు పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లి,ఆగష్టు 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : -** తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ కోటపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్. ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (మస్జిద్ బండ) ప్రాంగణంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ సిద్ధాంతానికి పునాది వేసిన జయశంకర్ సార్ కృషిని స్మరించుకోవడం, ఆయన ఆదర్శాలు తెలంగాణ యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని నొక్కిచెప్పడం. రవి యాదవ్ మాట్లాడుతు "ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ సిద్ధాంతం మనందరికీ ప్రేరణ. ఆయన ఆదర్శాలతో మేము తెలంగాణ యువజనుల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేము." అని అన్నారు. ఈ కార్యక్రమంలో కే ఎన్ రాములు, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, జమ్మయ్య, శ్రీకాంత్ యాదవ్, స్వామినాథ్, డాక్టర్ రవికుమార్, స్వామి ముదిరాజ్, నవీన్ గౌడ్, రాజు గౌడ్, మున్నా, శంకర్, శ్రీనివాస్, రామ దేవి, స్వరూప, శశికళ, ఆశ మారాజు, అనిత , గంగామని, రాజమణి, సురేష్ యాదవ్, గడ్డ మహేష్, రాకేష్ , శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలు తెలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గండ్రాతి బాలరాజు గౌడ్**

షాద్ నగర్ ఆగస్టు 6 (నిజం చెపుతాం)బీ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలో లోవోల్టేజ్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు 22 నూతన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు, 10 కిలోమీటర్ల కండక్టర్, 3కిలోమీటర్ల కేబుల్, 200 పోల్స్ మంజూరు చేసినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, విద్యుత్ సిఎండి ముషారఫ్ ,విద్యుత్ డిఈ శ్యాంసుందర్ రెడ్డి, విద్యుత్ ఏఈ లకు ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గారి చొరవతో గత మూడు నెలల్లో రైతుల కోసం 100 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించడం జరిగిందని వచ్చే 3 నెలలలో నెలకు 20 ట్రాన్స్ఫార్మర్ల చొప్పున మంజూరు చేయించి ఫరూక్నగర్



మండలంలోని రైతులకు లో వోల్టేజ్ సమస్య లేకుండా చేస్తామని తెలిపారు. అతి త్వరలో షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 6 సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విక్రమార్క శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు

# బయబ్రాంతులకు గురిచేసిన కొండచిలువ..

(నిజం చెపుతాం న్యూస్ ఆగస్ట్ 06/2025 అనంతగిరి) అనంతగిరి మండలం పరిదిలో గల పాలవరం గ్రామ చెరువు దగ్గర చెరువు కాపలాదారులుకు మొక్క లక్షమయ్య పొలం సమీపంలో తెల్లవారుజామున టైమ్ 3.20 సమయం లో రైతులు మరియు చెరువు కాపలాదారు లు మోటర్ ఆన్ చేసేందుకు వెళ్లగా



మొక్క లక్ష్మయ్యా పొలము వద్ద ఈ కొండచిలువ వారికి పట్టుపడటం జరిగింది .దానిని చెరువు కాపలాదారులు జాగ్రతగా కర్రలతో కొట్టీ చంపారు. మోటార్ల దగ్గరకి వెళ్ళే రైతులు, గొర్ల కాసేవారు ,గ్రామ ప్రజలు జాగ్రత్తగా సంచరించాలని గ్రామ సర్పంచ్ మరియు చెరువు కాపలాదారులు పేర్కొన్నారు.

# షిరిడి నగర్ కాలనీ వాగు లో గుర్రపు డెక్కను పరిశీలించిన మాజీ సర్పంచ్ ఎర్నేని

**- వాగు నుండి గుర్రపు డెక్కను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ చరవాణిలో సంప్రదించిన ఎర్నేని-**
**- సాయి నగర్ కాలనీ వాసు లకు వరద ఇబ్బంది రాకుండా సమస్యను పరిష్కరిస్తా... మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు.**



కోదాడ, ఆగస్టు 06( నిజం చెపుతాం )కోదాడ పట్టణ పరిధిలోని షిరిడి నగర్ కాలనీవాసులకు వాగు నుండి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. బుధవారం షిరిడి సాయి నగర్ కు వచ్చే వాగులో గుర్రపు డెక్కను ఆయన పరిశీలించి మాట్లాడారు. తమ్మర వాగు లో ఉన్న గుర్రపు డెక్క ఈ వాగులో వేయడం మూలంగానే గతంలో కూడా షిరిడి సాయి నగర్ వరద ముంపుకు గురైందని గుర్రపు డెక్కను తొలగించాలనీ ఆయన మున్సిపల్ కమిషనర్ రమాదేవితో చర్వాణిలో సమస్యను వివరించారు. మున్సిపల్ అధికారి రాజయ్య కు గుర్రపు డెక్కను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. గుర్రపు డెక్క కారణంగా కాలనీ వాసులకు దుర్వాసనతో అనారోగ్యం కలుగుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. కాలనీవాసులకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుడికి అంతిమ వీడ్కోలు

**- కాంగ్రెస్, బీఆర్ఎస్, పలు రాజకీయ పార్టీలు నివాళులర్పించిన వైనం**



నాగారం ఆగస్టు 6.నిజం చెపుతాం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సి ఆర్ పి ఎఫ్ సైనికుడు ఏమండ్ల వెంకట రత్నం కు ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం అనారోగ్యం హైదరాబాదులో మృతి చెందగా బుధవారం నాడు ఆయన స్వగ్రామంలో ఫణిగిరిలో జి సి రంగారెడ్డి సి ఆర్ పి ఎఫ్ క్యాంప్ నుండి సి ఆర్ పి ఎఫ్ ఇన్స్పెక్టర్ వి. జెగ్రయ్య హెడ్ కానిస్టేబుల్ జి.లక్ష్మి నారాయణ కానిస్టేబుల్ జైపాల్ లు ఫణిగిరి గ్రామానికి విచ్చేసి సైనికుడి భౌతిక కాయం పై పూల బొకే ఉంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సైనిక లాంచనలతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమం లో మాజీ సి ఆర్ పి ఎఫ్ హావల్దార్లు సోమయ్య దశరథ, నాగారం బి ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ రెడ్డి, జంగిలి ఉపేందర్ రావ్, నాగు వెంకన్న,యువజన సంఘాలు, కుల సంఘం పెద్దలు,కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు




హుజూర్ నగర్ ఆగస్టు 6 నిజం చెపుతాం న్యూస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల హుజూర్నగర్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా జయశంకర్ చిత్రపటాన్ని ఇన్చార్జి ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్ బ్రహ్మచారి పూలమాల వేసి అలంకరించారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ జయశంకర్ సార్ ఉన్నతమైన సేవ తెలంగాణ కోసం పోరాడిన తత్వాన్ని విద్యార్థులకు వివరించారు అదేవిధంగా కళాశాల తెలుగు అధ్యాపకులు మహేష్ గారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో జయశంకర్ గారి పాత్ర నాయకత్వ లక్షణాలు వివరించారు నీళ్లు నిధులు నియామకాల వలన తెలంగాణ ప్రాంతం వెనుకబాటుతనాన్ని వివరించారు దానికోసం పోరాడిన మేధావులలో జయశంకర్ సార్ ప్రస్తావన విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రాజీవ్ వికాస్ ను వెంటనే అమలు చేయండి

**- టిడిపి జిల్లా నాయకుడు గాలిపెల్లి నాగన్న డిమాండ్**



ఇచ్చోడ ఆగస్టు 06,(నిజం చెబుతాం న్యూస్ టుడే) అదిలాబాదు జిల్లా పార్లమెంట్ బోథ్ నియోజకవర్గంలో అదిలాబాద్ పార్లమెంట్ తెలుగుయువత అధ్యక్షుడు గాలిపల్లి నాగన్న బుధవారం ముఖ్య అతిథి గా రావటం జరిగింది. బోథ్ కన్వీనర్ శివారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల కు ఉపాధి కల్పించడానికి యువతకు రాజీవ్ యూవవికాసం పతకం తెచ్చి యూవతను ఆదుకొంటారని చెప్పి ఇంతవరకు ఈ పథకాన్ని ఇంప్లిమెంట్ చేయడం లేదు. 10సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ ఎటువంటి లోన్స్ ఇవ్వకుండా యూవత ను మభ్యపెటింది కాబట్టి యూవత పెద్ద ఎత్తున లోన్స్ కి అప్లై చేసుకోనారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఇంకా అమలు చేయకపోవడం తోని యూవత లో నిరాశ మొదలువుతుంది కావున యువత ఎప్పుడు అమలు చేస్తారని ఎదురు చూస్తూ ఉన్నారు. లోకల్ బడి ఎలక్షన్ కన్నా మెందే రాజీవ్ యూవ వికాసం అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో బోథ్ కన్వీనర్ శివారెడ్డి,ప్రధానకార్యదర్శి చందు, జి.నారాయణ,ఇచోడ్డ కన్వీనర్ బొజ్జ లక్ష్మణ్,తలమడుగు మండల్ అధ్యక్షులు గంగారెడ్డి, సోనాలా మండల్ అధ్యక్షులు మహబుబ్,గుడిత్నూర్ మండల అధ్యక్షులు మహేందర్, ఆదిలాబాద్ టౌన్ ప్రెసిడెంట్ తోకల గంగమ్మ, లు పాల్గొన్నారు

# బీసీ పోరుబాట ధర్నాలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ




తలమడుగు ఆగస్టు 06 ( నిజం చెపుతాం ప్రతినిధి ): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నేడు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీల రిజర్వేషన్ 42 శాతాన్ని పెంచే విధంగా కేంద్రం ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని నిర్వహిస్తున్న పోరుబాట మహా ధర్నాలో మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ డిసిసిబి అధ్యక్షులు అడ్డి బోజారెడ్డి గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఆత్మ చైర్మన్ గొల్ల రాజు తో కలసి పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాలు

అదిలాబాద్ ఆగస్టు 06(నిజం చెబపుతాం న్యూస్ ) టిడిపి అదిలాబాద్ జిల్లా జయశంకర్ జయంతి బుధవారం ఎన్టీఆర్ చౌలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం గాలి పెల్లి నాగన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కష్టపడ్డారు అని అన్నారు.ఈ కార్యక్రమం అదిలాబాద్ పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షుడు గాలిపల్లి నాగన్న ,టౌన్ ప్రెసిడెంట్ తోకల గంగమ్మ, తలమడుగు మండల అధ్యక్షులు సోమ గంగారెడ్డి గుడియాత్నూర్ మండల అధ్యక్షుడు పిట్ల మహేందర్, టౌన్ ప్రధాన కార్యదర్శి అలల దత్తు, టౌన్ ఉపాధ్యక్షుడు పెంటన్న, కార్యదర్శిలు షేక్ అక్తర్, అర్జున భాయి, షబానా లు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయా ప్రారంభం

**- మాజీ మంత్రి జోగు రామన్న తో కలసి ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్**



తలమడుగు ఆగస్టు 06 ( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు తాంసి భీంపూర్ మండల ప్రజల సౌకర్యర్థం వారి సమస్యలు తెలుసుకోవడానికి వేదికగా జిల్లా కేంద్రం లోని కైలాష్ నగర్ లో గల డిఆర్డిఏ గెస్ట్ హౌస్ ను బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గా ఏర్పాటు చేశారు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఎమ్మెల్యే నివాసం తలమడుగు భీంపూర్ తాంసి మండలాలకు దూరం అవుతున్న సందర్భంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గమనించిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఈ విషయాన్నీ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఆదిలాబాద్ పట్టణంలోని కైలాష్ నగర్ లో గల డిఆర్డిఏ గెస్ట్ హౌస్ ను బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గా కేటాయించాలని కోరి బుధవారం ఆదిలాబాద్ లో బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను మాజీ మంత్రి జోగు రామన్న గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ తాంసి భీంపూర్ తలమడుగు ప్రజల కు మరింత చేరువగా అలాగే సమస్యలు తెలుసుకోవడానికి వారికి దగ్గరగా ఆదిలాబాద్ పట్టణంలో క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తలమడుగు మండల నాయకులు తోట వెంకటేష్ మేకల రవికాంత్ యాదవ్ తాంసీ భీంపూర్ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడవులతోనే మానవ మనుగడ







**- సమస్త జీవరాశులకు నిలయం అడవులు**
**- చెట్ల పెంపకం మన కర్తవ్యం**
**- అడవుల సంరక్షణ మన అందరి బాధ్యత**

తలమడుగు ఆగస్టు 06 ( నిజం చెపుతాం ప్రతినిధి ): మానవ మనుగడ అనేది అడవుల తోనే ముడి పడి ఉందని అడవులు అనేక జీవులకు కేంద్రాలు గా నిలిస్తున్నాయని మానవ శరీరంలో ఊపిరితిత్తులు చేసే పని చేస్తాయని అని డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్ అన్నారు బుధవారం స్థానిక ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయులు విద్యార్థుల కు అడవుల అవశ్యాకత మీద కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రాణ వాయువు ను సమృద్ధి పరిచే ప్రధాన కార్యాలయాలు గా పని చేస్తాయి వర్షపాతానికి ప్రధాన ఆధారం ఈ అడవులే నేలకోత నివారణకు శబ్ద కాలుష్య నియంత్రణకు అడవులు ఎంతగానో తోడ్పడుతాయి అని జీవ వైవిధ్య స్థిరత్వంలో సహాయ పడుతు మానసికోల్లాస విలువలను కలిగి ఉంటాయి కానీ ఆధునిక మానవుడు నిరంతరం అభివృద్ధి పట్టణీకరణలపై మక్కువ చూపుతూ స్వార్థంతో ప్రకృతి వినాశననికి పాల్పడుతున్నాడు చెట్ల ను నరికివేయడం వల్ల అడవులు క్రమంగా క్షిణించిఅడవుల విధ్వంసానికి దారితీస్తున్నది దీని ఫలితంగా భూతాపం లానినో ఎల్నినో వేడిగాలులు వంటి వాతావరణ అసాధారణతలకు వరదలకు కరవు కాటకాలకు విపత్తులకు కారణమవుతోంది అడవుల్లో వ్యాధిగ్రస్తమైన క్రూర జంతువులు జన వాసాల్లోకి రావడం వల్ల ఎబోలా జికా బర్డ్ ఫ్లూ సార్స్ ఫ్లూజ్వరం కరోనా వంటి జూనోటిక్ వ్యాధుల వ్యాప్తితో పాటు ధన ప్రాణ నష్టం జరుగుతోంది అని అన్నారు ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ రెడ్డి ఏంఈవో వెంకటరమణ ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి రాజేందర్ మురళీధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఆటో బోల్తా అదుపుతప్పి



ఇచ్చోడ ఆగస్టు 06,(నిజం చెపుతాం న్యూస్ టుడే) సిరికొండ మండల కేంద్రంలోని సుంకిడి గ్రామ సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తాపడడం జరిగింది. బుధవారం సిరికొండ నుండి ఇచ్చోడ వైపు వెళ్తుండగా సుంకిడి గ్రామ సమీపంలో రోడ్డుకు అడ్డంగా మేకల మంద రావడంతో ఆటోకు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అదుపుతప్పి ఆటో లోయలో పడిపోయింది. దీంతో డ్రైవర్ కు అల్ప గాయాలతో బయటపడ్డాడు. ట్రాక్టర్ సాయంతో ఆటోను బయటకు తీశారు. ఆటోలో ఉన్న వారికి ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డారని ఆటో డ్రైవర్ మాట్లాడుతూ పేర్కొన్నారు.

# ఐటీడీఏ వారి ఆధ్వర్యంలో వ్యాధులపై అవగాహన సదస్సు






జన్నారం,ఆగస్టు 06,(నిజం చెపుతాం న్యూస్) ప్రతి సంవత్సరం జూలై,ఆగస్టు నెలల వరకు వర్షాకాలంలో కొత్త నీళ్లు పాత నీళ్లు కలిసితం అయ్యి జలుబు,దగ్గు,జ్వరాలు అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఐటిడిఎ పిఒ చెప్పడం జరిగింది.అలాగే దంతన్ పల్లి పీ హెచ్ సి ఉట్నూర్ మండల కేంద్రంలోని గ్రామం భూపేట హీరాపూర్,హీరాపూర్,గ్రామాలలో ఆదిమ కొలం సాంస్కృతిక సంఘం కుమురం సూరు కలజత ఐటిడిఎ వారి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది.ఆదిమ కొలం సాంస్కృతిక సంఘం ప్రధాన కార్యదర్శి సిడం భీంరావ్ మాట్లాడుతూ ముఖ్యంగా జాగ్రత్త పడవలసిన విషయాలు ఇంటి నుండి బయట సేను,సెలుకలు వరకు వర్షాకాలంలో తాగునీరు,తినే తిండి,ఆహారం పన్నుపాలరాలులో ఈగలు దోమలు కీటకాలు ఉంటాయని తినే ఆహార పదార్థాలను పరిశుభ్రంగా నీళ్లతోనే కడిగి తినాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొలం కలజత కళాకారులు,గ్రామ పెద్దలు అక్కలు అమ్మలు అన్నలు చెల్లెలు తమ్ముళ్ళు తమ తమ గ్రామాలలో మంచి పరిశుభ్రతను కాపాడుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారులు సిడం దేవురావు,ఆత్రం గంగారాం,సిడం రామారావ్,కొడప మెహరాజ్,తదితర కళాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఓ బూటకం..



గండిపేట ఆగస్టు 06 (నిజం చెపితాం): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం దొడ్డి దారిన ముస్లింలకు 10% రిజర్వేషన్ ఈ 42 శాతం లోనే 10% ఇస్తున్నదని దీనికి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ పోరాడుతున్నదని ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్న బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్, బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు చెరుకుల ఉదయ్, జియాగూడ బీజేపీ కార్పొరేటర్ దర్శన్, ఎస్సీ మోర్చ అధ్యక్షులు రాజేందర్ డిగన్, బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట నర్సింగ్ రావు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మనీష్ జెయిన్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఢిల్లీ ధర్నా- బీసీల కోసం కాదు, రాజకీయ హంగామా కోసం

సోమాజిగూడ, ఆగస్టు 6(నిజం చెప్తాం): "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేకంగా ఒక %౦% వేసి, సుప్రీంకోర్టు ద్వారా బిల్లులపై త్వరిత నిర్ణయం తీసుకునే మార్గం ఉంది. లీగల్‌గానే వెళ్లి సమస్య పరిష్కరించుకునే మార్గం ఉన్నప్పటికీ ఎందుకు ఈ రాజకీయ డ్రామాలు? ఎందుకు ఈ హంగామా? ఇది బీసీల హక్కుల కోసం పోరాటం కాదు, పార్టీ అగ్రనాయకత్వం దృష్టిలో పడే పబ్లిసిటీ స్టంట్ మాత్రమే" అని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రశ్నించారు. "సుప్రీంకోర్టు తమిళనాడు తీర్పు నేపథ్యంలో, రాష్ట్రపతి ఆర్టికల్ 143(1) కింద సుప్రీంకోర్టుకు పంపి 14 కీలక ప్రశ్నలకు సమాధానం కోరారు. అయినప్పటికీ, సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం పొందడానికి వీలుంది. కాగా, ఇందుకు భిన్నంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకం తప్ప వేరే ఏమీకాదు" అని వకుళాభరణం విమర్శించారు. బుసాని కమిషన్ %-% జస్టిస్ రెడ్డి కమిటీకి వేరే రీతీ, వేరే నీతి! "స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయడానికి బుసాని డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారమే సరిపోతే, ఆ నివేదికను స్వీకరించడానికి సీఎం, మంత్రులు సమయం కేటాయించలేదు. చివరికి బుసాని కమిషన్ తన నివేదికను ఎటువంటి ప్రచారం లేకుండా చీఫ్ సెక్రటరీకి సమర్పించాల్సి వచ్చింది. కానీ అదే సమయంలో జస్టిస్ సుధర్శన్ రెడ్డి వర్కింగ్ గ్రూప్ నివేదిక స్వీకరించడానికి సీఎం, డిప్యూటీ సీఎం, కొందరు మంత్రులు ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీకి వెళ్లారు. ఈ వ్యత్యాసం ఎందుకు? బుసాని కమిషన్, జస్టిస్ రెడ్డి కమిటీకి ప్రభుత్వం చూపిన ఈ తేడా రేవంత్ ప్రభుత్వ బీసీల పట్ల ఉన్న ప్రతికూల వైఖరికి నిదర్శనం" అని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ కి 16 నెలలు %-% బీసీల భవిష్యత్తుకు మాత్రం 'తూతూ మంత్రం' ఎందుకు?"కాళేశ్వరం ప్రాజెక్టుపై 'సమగ్ర అధ్యయనం' చేశామని 16 నెలలు పట్టిందని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, కోట్లాది బీసీల భవిష్యత్తును నిర్ణయించే అధ్యయనాన్ని మాత్రం కొన్ని రోజుల్లోనే ముగించింది. అంతేకాదు, ఈ ప్రక్రియలో నియమించిన కమిషన్‌లకు సమగ్ర పరిశీలన చేయడానికి అవసరమైన సమయమూ ఇవ్వలేదు. ఉదాహరణకు, బుసాని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలోని డెడికేటెడ్ కమిషన్‌కు కేవలం ఒక నెలలో నివేదిక



ఇవ్వాలని గడువు పెట్టారు. ఆయన నియామకానికి సంబంధించి జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు %+ూ చీశీ%.49లో ఇదే స్పష్టంగా ఉంది. నిజంగా నీ బుసాని కమిషన్ నివేదికలు సమగ్ర అధ్యయనం లేకుండానే సమర్పించారా? ఆ నివేదికల జాడ ఎక్కడ? పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు ఉంచలేదు? కాళేశ్వరం రిపోర్టు మాత్రం ప్రభుత్వానికి అవసరమైన భాగం సంక్షిప్తంగా వెంటనే విడుదల చేశారు. కానీ బీసీల జీవితాలపై కీలక నివేదికలు? అవి బయట పెట్టడం ఎందుకు లేదు? మొత్తం సర్వే %ూజుజుజుూజ% నివేదిక కులాల వారీగా ఎక్కడ? జస్టిస్ సుధర్శన్ రెడ్డి కమిటీ నివేదిక ఎక్కడ? ఈ కమిషన్‌లకు ఉన్న చట్టబద్ధతేమిటి? ఇవన్నీ చూస్తే బీసీ రిజర్వేషన్ల పేరుతో వాస్తవ చర్య కంటే ప్రస్తుత రాజకీయ హంగామా, మోసపూరిత ప్రదర్శనలు ఎక్కువ చేస్తున్నట్టు తేలిపోతోంది. కోట్లాది ఆశలు, కోట్లాది ప్రాణాలకు సంబంధించిన ఈ కీలక అంశంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం క్షమించరానిది. ఒకవైపు బీసీల రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ మైకింగ్ షోలా మార్చి పబ్లిసిటీ కోసం వాడుకుంటూనే, వాస్తవ పరిష్కారం కోసం ఏ ఒక్క చట్టబద్ధ చర్య కూడా తీసుకోకపోవడం ప్రభుత్వ అసలు రంగును బయటపెడుతోంది," అని ఆయన మండిపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ ఐక్య వేదిక అధ్యక్షుడు కాటం నర్సింహ యాదవ్,డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్, జాతీయ బీసీ అధ్యయన వేదిక కన్వీనర్ ఎం. మారుతీ ప్రసాద్, రాష్ట్ర బీసీ నాయకులు అంబటి సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక ఆచార్య జయశంకర్

## - ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్

హుజూర్‌నగర్(ఆగస్ట్ 6) నిజం చెపుతాం న్యూస్తెలంగాణ రాష్ట్ర సాధనే తన ఊపిరిగానీళ్లు,నిధులు, నియామకాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ధీశాలి ఆచార్య జయశంకర్ అని ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్ కొనియాడారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాతరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి అన్ని వర్గాల వారికి చేరేలా,ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను తొలి,మలిదశ ఉద్యమాలలో పోరాట పటిమను ప్రదర్శించారని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ అన్ని వర్గాల వారిని ఏకతాటిపై తీసుకొచ్చారని



తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనకై తన జీవితాంతం పరితపించారని, ఆయన చేసిన పోరాటం భావితరాలకు ఆదర్శప్రాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా అటవీశాఖ శాఖ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 08, (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది.బైరాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు భారీగా తరలివచ్చారు. కార్యాలయం ప్రధాన గేటు వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. అటవీ శాఖ స్థలంలో మక్క పంట వేయడాన్ని వ్యతిరేకిస్తూ అటవీ శాఖ అధికారులు మంగళవారం బైరాపూర్ గ్రామానికి వెళ్లారు. అక్కడ ప్రకాష్ కు చెందిన మక్క చేనుపై గడ్డి మందు చల్లారు. దీంతో తీవ్రమైన స్థాపానికిస్థితికి గురైన రైతు ప్రకాష్ అక్కడే ఉన్న గడ్డి మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ప్రకాష్



ఆత్మహత్య యత్నానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రొఫెసర్ డాక్టర్ ఆచార్య కొత్తపల్లిజయశంకర్ జయంతి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 6(నిజం చెపుతాం)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో డాక్టర్ ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా మహనీయునికి నివాళు లర్పిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు.హౌతెలంగాణ ం ా ( ష ✓ ట సమితిహౌపార్టీఏర్పాటులోహౌకె.చంద్రశేఖరరావుకుహౌసలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేకహౌతెలంగాణహౌరాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.హౌతెలంగాణహౌరాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు. జయశంకర్ జ్ఞాపకార్థంహౌజయశంకర్ జిల్లాహౌ ఏర్పాటు చేశారు.తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్త అందుకున్నది. ఆయన



తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినిపించిన పోరాట శీలి. ఈ కార్యక్రమంలో విజయ మంగళ హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ మధుసూదన్ రావు ప్రతాప్ రఘురాం రెడ్డి నిర్మల శ్రీదేవి వెంకటేష్ మాణిక్యప్ప పాల్గొన్నారు.

# బీజేవైఎం కొండాపూర్ డివిజన్ అధ్యక్షుడుగా గుమ్మడి సాయి సుకుమార్ పటేల్...

శేరిలింగంపల్లి ఆగష్టు 06 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కొండాపూర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ , కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ , కొండాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి చేతుల మీదుగా నియామక పత్రాన్ని స్వీకరించడం జరిగింది,కొండాపూర్ డివిజన్ బీజేపీ యువ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన గుమ్మడి సాయి సుకుమార్ పటేల్ మాట్లాడుతూ..బీజేపీ సిధాంతం ఆదర్శాలకు నీతీ, నిజయితీ,నిబద్దత, క్రమశిక్షణ , చిత్తశుద్ధితో, వ్యవరిస్తానని డివిజన్ లోని బీజేవైఎం నాయకులు , కార్యకర్తలను సమన్వాయం చేస్తూ, డివిజన్ లోని యువత , స్థానిక ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలపై పోరాటం చేస్తాని మాట ఇస్తూ , నా పైన నమ్మకం ఉంచి , నాకు బాధ్యతను ఇచ్చిన బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ కి, గంగుల చంద్రశేఖర్ యాదవ్ కి, గంగల రాధాకృష్ణ యాదవ్ కి, డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ కి, కైతాపురం జితేందర్ కి, బీజేవైఎం నాయకులు తోట్ల భరత్ కుమార్ కి , పిల్లి సాయి కుమార్ , డివిజన్



బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి కి,శేరి నవీన్ రెడ్డి కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు అరవింద్ చక్రవర్తి , హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , కొండాపూర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి కైలా రాజేందర్ రెడ్డి , బీజేవైఎం నాయకులు రాము యాదవ్, సంపత్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 06(నిజం చెపుతాం)తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో గల ప్రొఫెసర్ జయశంకర్ గారి విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీలు ముజామిల్, భూపాల్, బక్షిరామ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, నర్సింలు యాదవ్,యువత అధ్యక్షులు



మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గోపాల్,నాయకులు సురేష్, అశోక్ రెడ్డి, గణపతి, తదితరులు ఉన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ పై అవగాహన కార్యక్రమం





హుజూర్ నగర్ ఆగస్టు 6 నిజం చెపుతాం న్యూస్ ఆగస్టు 11 నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా హుజూర్నగర్ ఎంపీడీవో ఆఫీసు నందు పాఠశాల మరియు అంగన్వాడి ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు పిల్లలలో నులి పురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని తినే ఆహారం పేగుల్లోకిహౌచేరినప్పుడు రక్తంలోకి చేరాల్సిన పోషకాలను నులిపురుగులే పీల్చుకోవడంతో చిన్నారుల్లో ఎదుగుదల నిలిచిపోయి రోగాల బారిన పడుతారు. ఆకలి మందగించి ఒక్కోసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది.ఇవి పరాన్న జీవులు కనక పేగులను ఆవాసంగా మార్చుకొని వేల సంఖ్యలో గుడ్లు పెడతాయి. మల విసర్జన ద్వారా బయటకొచ్చి మన చుట్టూ పరిసరాల్లో వ్యాపిస్తాయి. మట్టిలో కలిసిపోయిన గుడ్లు తీవ్ర వాతావరణాన్ని సైతం తట్టుకొని ఏండ్లతరబడి అలాగే ఉంటాయి. నులిపురుగుల నివారణకు గాను ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను ఒకటి నుండి రెండు సంవత్సరాలలోపు వారికి అరమాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర మింగించడం జరుగుతుందని తెలియజేశారు. ఆగస్టు 11న మాత్రలు మింగనటువంటి వారికి తిరిగి ఆగస్టు 18న మాపప్ డే కార్యక్రమం ద్వారా మింగించనున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ పబ్లిక్ నర్సింగ్ అధికారి నూర్జహాన్ బేగం ,ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ ఉదయగిరి శ్రీనివాస్ మండలంలోని ఉపాధ్యాయులు మరియు అంగన్వాడి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కన్న కూతురిపై హత్యాచారం...

సభ్యసమాజం తలదించుకునే అత్యంత కిరాతకమైన నేరానికి పాల్పడిన ఓ కసాయి తండ్రికి న్యాయస్థానం మరణశిక్ష విధించింది. 15 ఏళ్ల కన్న కూతురిపైనే అత్యాచారం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన కేసులో ఈ సంచలన తీర్పు వెలువడింది. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ బర్ధమాన్ జిల్లా అసన్‌సోల్‌లో ఉన్న పోక్సో ప్రత్యేక కోర్టు ఈ ఘటన జరిగిన 15 నెలల్లోనే విచారణ పూర్తి చేసి నిందితుడికి ఉరిశిక్ష ఖరారు చేసింది.వివరాల్లోకి వెళితే, అసన్‌సోల్‌లోని హీరాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగ్‌బంధ్ ప్రాంతంలో గత ఏడాది మే 13న ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. బాలిక తల్లి ఇంటికి వచ్చేసరికి, తన కూతురు మంచంపై పడి ఉండి ముక్కు, చెవుల నుంచి రక్తం కారుతూ కనిపించింది. ఆమె మెడపై కూడా గాయాలున్నాయి. భయంతో తల్లి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. ఆ సమయంలో భర్త తనను ఆసుపత్రికి వెళ్లకుండా అడ్డుకున్నాడని తల్లి ఆరోపించింది. అయితే, స్థానికులు బలవంతంగా బాలికను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు తండ్రిని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. పోస్ట్‌మార్టం నివేదికలో బాలికపై అత్యాచారం జరిగినట్లు, అనంతరం తాడుతో గొంతు బిగించి చంపినట్లు తేలింది. పోలీసులు ఇంటి సమీపంలోని చెత్తకుండీ నుంచి హత్యకు ఉపయోగించిన తాడును కూడా స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో 16 మంది సాక్షుల వాంగ్మూలాలు, ఇతర కీలక ఆధారాలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. ముఖ్యంగా, బాధితురాలి శరీరంపై, దుప్పట్లపై లభించిన డీఎన్ఏ ఆనవాళ్లు నిందితుడైన తండ్రితో సరిపోలడం ఈ కేసులో తిరుగులేని సాక్ష్యంగా నిలిచిందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ సోమనాథ్ చట్టరాజ్ తెలిపారు. తల్లి వాంగ్మూలం, దర్యాప్తు అధికారి, వైద్యుల నివేదికలు, ఇతర సాక్ష్యాధారాల ఆధారంగా జడ్జి సుపర్ణ బందోపాధ్యాయ నిందితుడిని దోషిగా నిర్ధారించి, బుధవారం నాడు మరణశిక్ష విధిస్తూ తుది తీర్పును ప్రకటించారు.

# కాళేశ్వరంపై నివేదిక తప్పులతడక

కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విచారణ కమిటీ ఇచ్చిన నివేదికపై బీఆర్ఎస్ కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విమర్శలు గుప్పించారు. ఆ నివేదిక తప్పులతడక అని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, బీఆర్ఎస్ పార్టీలను అప్రదిష్టపాలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ అనుమతులతోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ ను నిర్మించారని, కేవలం రెండు పిల్లర్లు కుంగిపోతే కాంగ్రెస్ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని కృష్ణారావు విమర్శించారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ లో ఇంజినీర్లు, కార్మికులు మృతి చెందిన ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో కుంగిన పిల్లర్లకు వెంటనే మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రాజకీయంగా ఈటలను ఎదుర్కోలేక కుట్ర చేస్తున్న రేవంత్ రెడ్డి

## - ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 7 (నిజం చెపుతాం)తెలంగాణలో 420 హామీలు,6 గ్యారంటీలలో రేవంత్ రెడ్డి ఇచ్చిన వాటిలో ప్రధానమైనది కల్వకుంట్ల కుటుంబానికి సంబంధించిన అవినీతిని వెలికి తీయడం వారిని శిక్షించడం కానీ రాజకీయ పదవీ కాంక్ష తప్ప పరిపాలనతో ప్రజల జీవితాలను బాగు పరచాలనే బుద్ధి మాత్రం లేదు అహంకార,కుటుంబ విచ్చలవిడి అవినీతికి పరాకాష్ట అయిన కేసీఆర్ కుటుంబాన్ని అటు తర్వాత అంతకన్నా పది రెట్లు అసమర్థుడు రేవంత్ రెడ్డి పాలన చూసిన ప్రజలకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పతాక స్థాయిలో పనిచేసిన బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక లాంటి ఈటల రాజేందర్ పై బట్ట కాల్చి మీదేసే ప్రయత్నం చేస్తున్న నీచుడు రేవంత్ రెడ్డి రేవంత్ తప్పులను ప్రశ్నిస్తూ కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న బీజేపీ ని ఈటల రాజేందర్ ను ఉత్తుత్తి లీకులతో ప్రజల్లో బద్నాం చేసే కుట్ర మాత్రమే దేశంలో ఏ రాష్ట్రంలో అయినా ఏ ప్రభుత్వంలో అయినా నిర్ణయాలు మంత్రివర్గ ఉమ్మడి బాధ్యతగా ఉంటాయి,రాజ్యాంగంలో ఆర్టికల్ 164(2) ఇదే అంశాన్ని స్పష్టం చేస్తుంది మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘానికి నాటి కేసీఆర్ నేటి రేవంత్ రెడ్డి మంత్రి సహచరుడు తుమ్మల నాగేశ్వరరావు సభ్యులే మరి ఆ తుమ్మల నాగేశ్వరరావు ను ఎందుకు విచారణ కమిటీ పిలవలేదు నాటి కేసీఆర్ హయాంలో ఆర్థిక మంత్రి గా నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు జరిపారా? అటువంటి ఆర్థిక అవకతవకలకు మాత్రమే ఈటల రాజేందర్ బాధ్యులు కానీ రేవంత్ రెడ్డి మాత్రం భారాసా అవినీతిని నిరూపించలేక ఆ నెపాన్ని బీజేపీ లో ఉన్న ఈటల పై నెట్టివేస్తున్నారు.. రాష్ట్రంలో కేసీఆర్ సొంత కొడుకు కేటీఆర్ అయితే దత్త పుత్రుడు రేవంత్ రెడ్డి దత్త పుత్రుడు రేవంత్ ఉన్నన్ని రోజులు కేసీఆర్ %d% కో జీవితాంతం సేఫ్.. ప్రముఖ నటుడు సూర్య నటించిన సినిమా సింగం సినిమాలో బైట ప్రపంచానికి బద్ధ శత్రువులుగా కనిపించే ఇద్దరు విలన్ల లోలోపల ఒక్కటే,అదే విలన్ల పాత్ర ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కేసీఆర్ పోషిస్తూ ప్రజల్ని మభ్య పెడుతూ పబ్బం గడుపుకుంటున్నారు రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదు కాబట్టి సీబీఐ అధ్యక్షుడిగా గత ప్రభుత్వంపై చేసిన అన్ని ఆరోపణలు న్యాయస్థానాల్లో వేసిన కేసులు ఏ ఒక్కదానిపై విచారణ కేసీఆర్ కుటుంబ అవినీతిని నిరూపించే విధంగా కాకుండా కేవలం డైలీ సీరియల్ ను తలపించేలా ఉంది ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కాలేరు రామోజి మాజీ ఎంపిటిసి ఏనుగు లక్ష్మారెడ్డి ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, పోచారం మున్సిపల్ అధ్యక్షులు సురేష్ నాయక్ జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మల్లిఖార్జున్ జైపాల్ రెడ్డి, ఘట్కేసర్ మండల కార్యదర్శి రమేష్ నాయుడు, ఓబిసి మోర్చ అధ్యక్షులు సత్యనారాయణ స్థానిక బిజెపి నాయకులు మచ్చెందర్ రెడ్డి మహేష్ సాయిలు, తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ ముదిరాజ్ స్మశానవాటిక శాంతినగర్ కమ్యూనిటీ హాల్ రూ. 56 లక్షల నిధులు మంజూరు

## - కమ్యూనిటీ హాల్, గ్రేవ్ యార్డ్ నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను అందచేసిన రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ ఆగస్టు 7 ( నిజం చెపుతాం )ఉప్పల్ డివిజన్ ముదిరాజ్ స్మశానవాటిక కు శాంతినగర్ అభివృద్ధికి మరో సారి భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు కొరకు రూ.15 లక్షలు, ముదిరాజ్ శ్మశాన వాటిక అభివృద్ధికి రూ.31 లక్షల నిధులు మంజూరు అయినట్లుగా చెప్పారు. ఉప్పల్ ముదిరాజ్ సంఘం సభ్యులకు, శాంతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులు మంజూరు చేయించినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్లుగా చెప్పారు.అందులో భాగంగానే ఉప్పల్ శాంతినగర్ కమ్యూనిటీ హాల్ ముదిరాజ్ శ్మశానవాటిక కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ తిక్క ప్రకాష్, కొక్కొండ యాదగిరి, ఎర్ర అగ్గిరాజు,లింగంపల్లి రామకృష్ణ, అలుగుల అనిల్ కుమార్ జనగాం రామకృష్ణ, ఎర్ర చందర్, రుతవ్య, గట్టు ఇందిరా గుండెల్లి అనిత జనగాం విజయ కొడిక్కల విజయ ముదిరాజ్ సంఘం నాయకులు మహంకాళి కృష్ణ, ఈగ అంజయ్య ,ఈగ లక్ష్మణ్,రాపాక వెంకటేష్, ఈగ సంతోష్ ,రాపాక నర్సింగ్, ఈగ బాబు, తలారి వెంకటేష్ ,ఈగ రాజేష్ , మహంకాళి రాజు, తలారి జహంగీర్, తలారి విజయ్, కుక్కల విజయ్ తలారి వినయ్ పాల్గొన్నారు

# ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 7 (నిజం చెపుతాం) ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించడం జరిగింది.ఎమ్మెల్యే పల్లా ను ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు విద్యార్థులకు బి.టెక్ సీట్లు అలాగే ఫీజు లో రాయితీ కోసం అడగడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జనగామ ఎమ్మెల్యే తప్పకుండా చేస్తానని తెలియజేశారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

## - ఎస్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు రంగారెడ్డి..



మాద్గుల ఆగస్టు 06 (నిజం చెపుతాం):నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎస్ టియు రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తు పాండు రంగారెడ్డి అన్నారు.బుధవారం సభ్యత్వ నమోదులో భాగంగా మాద్గుల మండలంలోని కొల్కుల పల్లి,మాద్గుల,అందుగుల,ఇర్విన్, అర్కపల్లి తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రెండు సంవత్సరాల కాల పరిమితి పూర్తయినందున ప్రజా ప్రభుత్వం మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నూతన పిఆర్ సిని,పెండింగ్ డి ఏ లను,నూతన ఆరోగ్య కార్డులను వెంటనే అమలు పరిచే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని ఉపాధ్యాయుల యూనియన్ తరఫున ప్రజా ప్రభుత్వాన్ని కోరారు. సెక్షన్ లను పరిగణలోకి తీసుకోకుండా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు సమంజసం కాదని వారు అన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలనడం వలన ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ప్రభుత్వం ఈ సమస్యను విరమించుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సుధాకర్.వి.వి మాట్లాడుతూ ఇప్పటికే పేరుకు పోయిన పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ప్రతినెలా 700 కోట్లు విడుదల చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.పాఠశాలలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా నూతన పాఠశాలలు ఏర్పాటు చేయడం సరికాదని వారు అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు హేతుబద్ధంగా లేదని, తీవ్ర మానసిక ఆందోళనలో ఉపాధ్యాయులు ఉన్నారని ఇది విద్యా బోధనపై ప్రభావం చూపుతోందని ఆవేదన వెలిబుచ్చారు.పాఠశాలల మూసివేత గురించి చెబుతున్న ప్రభుత్వం జనాభాకు అనుగుణంగా నూతన పాఠశాలలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని అన్నారు.తక్షణమే ఉపాధ్యాయుల సర్దుబాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్టిఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్. పరమేశ,ఎస్టీయూ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నవీన్, సుర్వి విఘ్నేష్, అమన్ గల్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన యువకుడు

## - అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 7 (నిజం చెపుతాం)తన కున్న అభిరుచి, ఉత్సాహంతో ఓ యువ కుడు కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించాడు. నాచారానికి చెందిన మనీష్ యాదవ్ సౌత్ ఆఫ్రికాలోని టాంజానియ దేశం లోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించి జౌర అనిపిం చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో మిగిలిన ఎత్తైన పర్వతాలనుఅధిరోహిస్తానన్నారు. బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరూ బీమా సౌకర్యం కలిగి ఉండాలి



ఆగస్టు 6 నిజం చెప్పుతాం సూర్యాపేటప్రతి జర్నలిస్టు కుటుంబానికి భరోసాగా నిలబడాలిటీవీస్ జేవీ జర్నలిస్టులకు రెండు లక్షల బీమా బాండ్లను అందించి మాట్లాడినరాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరితెలంగాణ రాష్ట్రంలో మీడియా రంగంలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టు బీమా సౌకర్యం కలిగి ఉండాలని ప్రతి జర్నలిస్టు వారి వారి కుటుంబాలకు ఆర్థికపరమైన భరోసా కల్పించే విధంగా నడుచుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో (టీవీస్ జే ఏ) అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ లో కొనసాగుతున్న జర్నలిస్టులకు రెండు లక్షల ప్రమాద బీమాకు సంబంధించిన బాండ్లను అందించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు దుస్సా చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఉమ్మడి జిల్లాల నాయకులు జిల్లా నాయకులు మండలాల పట్టణాల నాయకులు తదితరులు పాల్గొన్నారుటీవీస్ జేవీ జర్నలిస్టులకు రెండు లక్షల బీమా బాండ్లను అందించి మాట్లాడినరాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరితెలంగాణ రాష్ట్రంలో మీడియా రంగంలో కొనసాగుతున్న ప్రతి జర్నలిస్టు బీమా సౌకర్యం కలిగి ఉండాలని ప్రతి జర్నలిస్టు వారి వారి కుటుంబాలకు ఆర్థికపరమైన భరోసా కల్పించే విధంగా నడుచుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి తెలిపారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో (టీవీస్ జే ఏ) అసోసియేషన్ కార్యాలయంలో అసోసియేషన్ లో కొనసాగుతున్న జర్నలిస్టులకు రెండు లక్షల ప్రమాద బీమాకు సంబంధించిన బాండ్లను అందించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఈ సౌకర్యాన్ని ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు దుస్సా చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఉమ్మడి జిల్లాల నాయకులు జిల్లా నాయకులు మండలాల పట్టణాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం

## - భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు



నాగారం ఆగస్టు 6.నిజం చెపుతాం నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో ఇటీవల బొంకూరు ముత్తమ్మ, కేశగాల్ల యాదమ్మ, మృతి చెందగా భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇరు కుటుంబ సభ్యులకు వేరువేరుగా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్, ఉపాధ్యక్షులు గొడిశాల అనిల్, కోశాధికారి దాసరి కనకయ్య, బొంకూరు మల్లయ్య, ఎస్ కే రఫీ, కల్లట్లపల్లి సూరయ్య, తదితరులు పాల్గొన్నారు

# తల్లి పాల వారోత్సవాలు

## - తల్లి పాలే పిల్లలకు అమృతం



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 06(నిజం చెపుతాం)నారాయణఖేడ్ నియోజక వర్గం మనూర్ మండల పరిధిలోనితిమ్మాపూర్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం రోజు తిమ్మాపూర్ అంగన్వాడీ టీచర్ ఇ. సత్య,తల్లి పాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, తల్లి పాల ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించుట జరిగింది, తల్లి బిడ్డకు పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, ముర్రుపాలు ప్రత్యేకత ను గురించి అవగాహన కల్పించడం జరిగింది, బిడ్డరోగ్యానికి డబ్బ పాలు మంచిది కాదని,తల్లి పాలే శ్రేయస్కరం అని చెప్పడం జరిగింది, అలాగే తల్లి బిడ్డకు వ్యక్తిగత శుభ్రత మరియు భద్రత కోసం అవగాహన కల్పించడం జరిగింది బిడ్డకు 6 నెలలు పూర్తి అయ్యేదాకా తల్లి పాలు మాత్రమే పట్టించాలి,6 నెలలు పూర్తి అయిన తర్వాత నే తల్లి పాలతో పాటు అదనపు హహారం ఇవ్వాలి, తల్లి కూడా పౌష్టిక ఆహారం తీసుకోవాలి ఆకుకూరలు,పాలు గుడ్లు రోజువారీ ఆహారంలో తప్పకుండా ఉండేలా చూస్కోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఆశ వర్కర్ మరోనిబాయి గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది,

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి

## - ప్రజా నాయకుడు విప్లవ గీతా రచయిత తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 7 (నిజం చెపుతాం)ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి ని సామాజికశాస్త్రాలు, తెలుగు విభాగం తరపున ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, అధ్యాపకులు వారి చిత్రపటానికి పుష్పమాల వేసి ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసి ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా, తెలంగాణ సిద్ధాంతకర్తగా నిలిచిపోయిన ఆచార్యులు కొత్తపల్లి జయశంకర్ సార్ అని ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ కీర్తించారు. ప్రజా గాయకుడు, విప్లవ గీత రచయిత, తెలంగాణ ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పిస్తూ వక్తలు ప్రసంగించారు. కార్యక్రమంలో విద్యార్థులు హేమలత (బీకాం) లక్ష్మి (బిపి) , బి.సాయి (బిపి). వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అధ్యాపకులు డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ పిఒ జె. విశ్వనాథ్ కుమార్, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమునా రాణి, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, ప్రవంతి, విజయలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.**




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 06 (నిజం చెపుతాం)జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాసంస్థలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు త్రాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రావాలని, విద్యార్థుల హాజరును వందశాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని జెడ్పీ పాఠశాలల్లో బాలశక్తి కార్యక్రమం ప్రారంభించామని, దీనిని విజయవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదన్నారు. వచ్చే వారం నుండి గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. పదవ తరగతి విద్యార్థులను ఇప్పటి నుంచే బోర్డు పరీక్షల కోసం ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యంగా అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డులో పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే

భద్రాచలం ఆగస్టు 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:చర్ల మండలంలో రైతు వేదిక ఆఫీస్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,చర్ల మండలంలోని ప్రజలకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన అర్హులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల ఎం.డి.ఓ. ఈదయ్య, ఎంపివో వలీ హజ్రత్, సివిల్ సప్లయ్ డిటి రాజులు, ఏపిఎం లక్ష్మి దుర్గ మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరియావరణ రక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం

భద్రాచలం ఆగస్టు 6(నిజం చెబుతాం చెపుతాం) న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో,141.బి ఎన్. సి.ఆర్.పి.ఎఫ్.తో కలిసి, యేటపాక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో పరియావరణ రక్షణ కోసం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 270 మొక్కలు మరియు వృక్షాలు నాటబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని యేటపాక పోలీస్ స్టేషన్ మరియు సి.ఆర్.పి.ఎఫ్.ప్రాంగణంలో నిర్వహించడం వలన నాటిన మొక్కలకు సుస్థిరత మరియు రక్షణ అందించబడుతుందని అధికారులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 141బి.ఎన్, సి.ఆర్.పి ఎఫ్,2.ఎన్.డి కమాండెంట్ శ్రీ ప్రీతమ్,యేటపాక పోలీస్ సిఐ ఎం.కె. రాజు,ఎస్ఐ అప్పలరాజు హాజరై, ఈ హరిత కార్యక్రమం విజయవంతమవడానికి తోడ్పడ్డారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారం ఇచ్చిన డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డి.ఎఫ్ ఓ) భద్రాచలం వారికి రోటరీ క్లబ్ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షురాలు రోటేరియన్ వి. వరలక్ష్మి, కార్యదర్శి రోటేరియన్ సిఏ బాల శ్రీకృష్ణ మహేంద్ర, కోశాధికారి రోటేరియన్ హరి ప్రసన్న కుమార్,నాయకత్వంలో విజయవంతంగానిర్వహించబడింది. ప్రోగ్రాం చైర్మన్ రోటేరియన్ ఎల్. వెంకటేశ్వరలూ,రోటరీ అసిస్టెంట్ గవర్నర్ రోటేరియన్






శ్రీమహా లక్ష్మి, ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ రోటేరియన్ దారా బాలాజీ, ప్రెసిడెంట్ ఎలక్ట్ రోటేరియన్ అజీమ్,పాస్ట్ ప్రెసిడెంట్స్ రోటేరియన్ యశోదా రాంబాబు, రోటేరియన్ అజయ్ కుమార్, రోటేరియన్ జకరయ్య,రోటేరియన్ మొహమ్మద్ రఫీ,రోటేరియన్ ప్రభాకర్ గుప్తా,రోటేరియన్ వసంతరావు,రోటేరియన్ చైతన్య మరియు క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 06 (నిజం చెపుతాం)జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం తెలంగాణ సైద్ధాంతిక కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. మొదటగా అధికారులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ జయంతి వేడుకలలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆజన్మాంతం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ఉద్యోగులు, మేధావులు, కళాకారులకు, తెలంగాణ ప్రజానీకానికి తెలియజెప్పి, స్వరాష్ట్ర ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ఆనాటి కాలంలో తెలంగాణలోని సబ్బండ వర్గాలను ఏకం చేసి తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ముందుండి నడిపించారని అన్నారు. దురదృష్టవశాత్తు స్వరాష్ట్ర సాధనను ఆయన చూడలేకపోయారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ కలలుగన్న తెలంగాణ రాష్ట్రాన్ని అధికారులు సమిష్టి కృషితో అభివృద్ధి చేసినప్పుడు ఆయనకి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. తెలంగాణ జాతి హితం కోసం ఎన్నో రచనలు చేశారని గుర్తు చేశారు. ఇలాంటి మేధావుల జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు. నేటి తరం వారికి ప్రొఫెసర్ జయశంకర్ గొప్పతనాన్ని తెలియజేలాలని తెలిపారు. ఆచార్య జయశంకర్ ఆలోచనలు మనందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఎంతగానో కృషిచేశారని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమకారునిగా, రచయితగా, ఎన్నో ఉన్నత చదువులు చదివిన మేధావిగా సుపరిచితులు అని చెప్పారు. అందరూ స్వరాష్ట్రంలో ప్రో. జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, సిపిఓ జీవరత్నం, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఏవో సూర్యారావు, డీఐఈవో పరుశురాం, మెప్మా పిడి సుభాష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ కేరళ పోలీస్!ఫ్రెండ్లీ పోలీస్

**- జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి:జివి రామిరెడ్డి.**

భద్రాచలం ఆగస్టు 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి ఆగస్టు 7 వరకు జరిగేజాతీయస్థాయి మాస్టర్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మాస్టర్ 4 విభాగంలో, 83 కేజీల కేటగిరీలో డివి శంకర్రావు,నాలుగు బంగారు పతకాలు సాధించడం జరిగింది. మాస్టర్ 4 క్యాటగిరిలో 105 కేజీల విభాగంలో వి మల్లేష్ కు నాలుగు బంగారు పతకాలు మాస్టర్ 2 క్యాటగిరిలో 74 కేజీల విభాగంలో మహంతి వెంకట కృష్ణాజి, 5వ స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చి విజయం సాధించిన ఆనందంతో తిరిగి రూముకు చేరుకునే సందర్భంలో ఆటోలో బ్యాగు మరిచిపోయి రూముకు చేరుకోవడం జరిగింది. రూముకు వెళ్లి చూస్తే ఆటోలో బ్యాగు మరిచిపోయినట్లు గమనించడం జరిగింది. ఆ బ్యాగులోనే సాధించిన పతకాలు కూడా ఉన్నాయి. సమయం రాత్రి 11 గంటలు రాష్ట్రం కాని రాష్ట్రం ఒకపక్క భాష రాదు ఏం చేయాలి రా భగవంతుడు అనుకోని నైట్ పోలీస్ కంట్రోల్ రూమ్ కి వెళ్లి రాత్రి 12 గంటలకు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కేరళ పోలీస్ వారు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు మీ యొక్క బ్యాగుని రేపు ట్రేస్ చేసి మీకు అప్ప చెబుతామని ఇక్కడ ఆటో వారు కూడా చాలా మంచివారు అని చెప్పి మీకు పోయిన మెడల్స్ చేకూర్తాయని అభయం ఇవ్వడం జరిగింది. అన్నమాట ప్రకారం వారు



కంట్రోల్ రూమ్ ద్వారా ఆటో డ్రైవర్స్ యూనియన్ కి మెసేజ్ పాస్ చేయడంతో పాటు, ఆటో డ్రైవర్ల యూనియన్ వాట్సప్ గ్రూపులో ఈ మెసేజ్ ను పంపి 14 గంటల అనతి కాలంలోనే వారు కేసును చేదించి మమ్మల్ని పిలిపించి మాకు అప్ప చెప్పడమే కాకుండా ఈ రాష్ట్రంలో బంగారు పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులను కోజికోడ్ ఎస్ హెచ్ ఓ జితేష్ తమ స్వహస్తాలతో మెడల్స్ ని వారి మెడలో వేసి ఘనంగా అభినందించడం జరిగింది. మాకు, పోయిన మెడల్స్ ను తిరిగి అందించిన దర్మిలా మాకు మళ్లీ మెడల్స్ సాధించినంత ఆనందం వేసింది. అతి తక్కువ సమయంలోనే బ్యాగును అప్పజెప్పినందుకు కేరళ పోలీస్ వారికి ధన్యవాదములు తెలియజేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 06 (నిజం చెపుతాం) నిర్మల్ గ్రామీణ మండలంలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. దశలవారీగా పనులు పూర్తయిన వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణాన్ని వేగంగా, నాణ్యంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల వివరాలను కలెక్టర్ సమీక్షించారు. ఇసుక సహా ఇతర నిర్మాణ ముడి సరుకుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఏఈ, అధికారులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాల పై ఉక్కుపాదం

తలమడుగు ఆగస్టు 06 (నిజం చెపుతాం ప్రతినిధి ) : కోసాయి గ్రామం లో పేకాట ఆడుతున్నారన్న ముందస్తు సమాచారం మేరకు కోసాయి గ్రామ శివారులో తనిఖీ చెయ్యగా పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులు పట్టుకోవడం జరిగింది అని ఎస్సై రాధిక తెలిపారు వారి నుండి 1100 రూపాయలు నగదు సీజ్ చేసి కేసు నమోదు సీజ్ చెయ్యడం జరిగిందని తెలిపారు అలాగే కోసాయి గ్రామ శివారులో గుడుంబా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు వెళ్లగా శిడం మాధవరావు అనే వ్యక్తి గుడుంబా కల్లు అమ్ముతున్నాడు అన్న సమాచారం మేరకు తలమడుగు ఎస్ఐ మరియు సిబ్బంది రైడ్ చేయగా శ్రీరామ్ మాధవరావు గుడుంబా అమ్ముతు పట్టుపడటం జరిగింది అని అతని దగ్గర నుండి గుడుంబా సీజ్ చేసుకొని కేసు నమోదు చెయ్యడం జరిగింది అని ఎస్సై రాధికా తెలిపారు ఈ రైడ్ లో కానిస్టేబుల్ పాల్గొన్నారు

# దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ బీవీ రాజు

**- ఉపాధ్యక్షులు కళ్యాణి,ఆదేశాలమేరకు**



భద్రాచలం ఆగస్టు 6(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ బీవీ రాజు,మరియు ఉపాధ్యక్షులు కళ్యాణి మేడం,ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ,ఆధ్వర్యంలో మూడో తారీకు ఆదివారం నాడు అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామం కి చెందిన ప్రశాంతి అనే అమ్మాయి కి ఇజ్రాయాలు అనే అబ్బాయికి ఇద్దరికీ దిశా ఆఫీస్ లో పెళ్లి చేయడం జరిగింది అమ్మాయి తరపున తల్లిదండ్రు ఒప్పుకోక పొగ పెద్ద మనుషులు అమ్మాయి తరఫున పెద్ద మనుషులు రావడం జరిగింది వాళ్ల ఇష్ట ప్రకారం పెళ్లి జరిగిందిఇంతకుముందు కూడా తల్లిదండ్రి పెళ్లి అమ్మాయికి మైనారిటీ తీరకముందు ముందు పెళ్లి చేస్తాను చెప్తే మన దిశా నుంచి వెళ్లి సిఐ,తో మాట్లాడి తల్లిదండ్రులకు అప్పగించడం చెప్పడం జరిగింది ఆ తర్వాత కూడా ఆ అమ్మాయిని దమ్మపేట తీసుకెళ్లి ఎవరికి తెలియకుండా పెళ్లి చేయాలని తీసుకువెళ్లడం జరిగింది అది తెలుసుకొని దిశా తరఫునుంచి వెళ్లి ఆపు చేయడం జరిగింది ఆ అమ్మాయిని తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్ప చెప్పగా మళ్లీ కూడా అదే కొట్టడం తిట్టిన అమ్మాయిని చాలా ఇబ్బంది పెట్టారు ఆ తర్వాత మళ్లీ తల్లిదండ్రితో మాట్లాడే అమ్మాయిని తీసుకువచ్చి దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ పినపాక నియోజకవర్గం సెక్రెటరీ రజిత కి ఈ అమ్మాయిని అప్పజెప్పడం జరిగింది ఇన్ని రోజులు ఇన్నినెలలు కూడా ఆమె దగ్గరే ఉండడం జరిగింది మన దిశ రజిత,దగ్గర మైనార్టీ తీరిన తర్వాత మూడో తారీకు మన దిశ ఆఫీసులో పెళ్లి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ పిట్టల కమలమ్మ,కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ బొల్లం అరుణ, పినపాక నియోజకవర్గం ప్రెసిడెంట్ హలవత్ శారద, భద్రాచలం మండల ప్రెసిడెంట్ స్రవంతి బూర్గంపాడు మండల ప్రెసిడెంట్ మంగ, విజయ ఏసు మని కృష్ణవేణి జయమ్మ పుష్ప, తదితరులు పాల్గొనడం జరిగింది.

# వేటాడి వెంటాడుతున్నా ఎస్సై జగదీష్

**- చోరీ కేసులో మహిళా దొంగ అరెస్ట్, చోరీ సొత్తు రికవరీ**

తిరుమలాయపాలెం ఆగస్టు 6 నిజం చెబుతాం న్యూస్ ,,తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో మే 23 న పగిళ్ల రామకృష్ణ ఇంట్లో దొంగతనం జరిగి బంగారం, వెండి వస్తువులు, ( బంగారపు నెక్లెస్ -1, ఉంగరాలు -2, చెవిదిద్దులు -2, మాటీలు -2, ఒక జత వెండి పట్టీలు, వెండి మొలత్రాడు,1) సుమారుగా లక్ష రూపాయల విలువ గల బంగారు, వెండి వస్తువులు దొంగిలించబడినవి. అట్టి నేరానికి పాల్పడిన డోర్నకల్ మండలానికి చెందిన మహిళను పట్టుకొని విచారించగా, తనే చోరీ చేసినట్లు ఒప్పుకోవడంతో ఆమె వద్ద నుండి బంగారం, వెండి వస్తువులు రికవరీ చేయడం జరిగింది. ఆమెను ఈరోజు అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టు నందు హాజరుపరచడమైనది.



# రియల్ ఎస్టేట్ బ్రోకర్ నివాసంలో పుర్రె, ఎముకలు!

కేరళలో తీవ్ర కలకలం రేపిన ఓ ఘటనలో, రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఇంటి ఆవరణలో కాలిన స్థితిలో ఉన్న పుర్రె, పదికి పైగా ఎముకల భాగాలను పోలీసులు కనుగొన్నారు. ఓ మహిళ అదృశ్యం కేసు విచారణలో భాగంగా చేపట్టిన ఈ తవ్వకాల్లో బయటపడిన భయానక దృశ్యాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. అలప్పుజా జిల్లా చెర్తలకు సమీపంలోని పల్లిప్పురంలో నివసించే సీఎం సెబాస్టియన్ (68) అనే రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఎట్టమనూర్‌కు చెందిన జైన్ మాథ్యూ అలియాస్ జైనమ్మ (65) అనే మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు, విచారణలో భాగంగా సెబాస్టియన్ ఇంటి వద్ద సోదాలు చేపట్టారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- భద్రాచలం,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల కలలు నెరవేరుతున్నాయని అన్నారు.. రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు చెక్కులు,నూతన రేషన్ కార్డులు అందజేశారు.. మొత్తం 18 కల్యాణ లక్ష్మి చెక్కులు, 1608 కుటుంబ సభ్యులకు734 రేషన్ కార్డులు అందజేసినట్లు తెలిపారు...ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య. సివిల్ సప్లై డిటి రాజు. ఎంపీ ఓ. వలీ హాజరత్. సొసైటీ అధ్యక్షులు పరుసూరి రవికుమార్.. వెలుగు ఏపీఎం లక్ష్మీ దుర్గ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు గుండెపూడి భాస్కరరావు ఇందల బుచ్చిరాజు.రెవెన్యూ సిబ్బంది. కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు



# ప్రభుత్వ కళాశాల లో సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

బోనకల్ ఆగస్టు 6 నిజం చెపుతాం: బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం నాడు స్థానిక పోలీస్ డిపార్ట్ మెంట్ కళాశాల ,యన్ యస్ యస్ .యూనిట్ ఆధ్వర్యం లో సైబర్ నేరాల పై అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ నళినిశ్రీ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిధిగా బోనకల్ మండల యస్ ఐ,పొదిల వెంకన్న హాజరయ్యారు. ఆయన కళాశాల విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఎవరైనా తాము సైబర్ నేరానికి గురి అయ్యాయని గ్రహించిన వెంటనే 1930 కు కాల్ చేయాలని సూచించారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాల కు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఈవ్ టీజింగ్ కు పాల్పొడద్దని హెచ్చరించారు. క్రమశిక్షణ తో మెలగటం, తల్లిదండ్రులను, గురువులను గౌరవించటం , లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించడం విద్యార్థుల కర్తవ్యంఅని సూచించారు. ఈ కార్యక్రమం లో కళాశాల సీనియర్ అధ్యాపకులు జోనాతన్ బాబు, యన్ యస్ యస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తిరుపతిరావు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,కళాశాల విద్యార్థులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# అస్తమించిన రాజకీయ శిఖరం..!





**- కామ్రేడ్ బోల్లోజు అయోధ్య..**
**- ఆయనే విప్లవ కెరటం, కమ్యూ నిస్ట్ భీష్ముడు..!!**
**- పోరాటాల సారథి.. అండను కో ల్పోయిన ఏజెన్సీ ప్రజలు**
**- శోక సంద్రంలో అభిమాన గణం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు : భారత కమ్యూనిస్టు ఉద్యమంలో మరో రాజకీయ శిఖరం నేల కొరిగింది. ఐదు దశాబ్దాల పాటు ఎర్రజెండా నీడలో పయనించిన కామ్రేడ్ బొల్లోజు అయోధ్య విశ్రమించారు. బుధవారం తెల్లవారు జామున సూర్యపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పినపాక నియోజకవర్గంలో ప్రజా పోరాటాల సారథిగా, ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు పోరాటాలకు, ఉద్యమాలకు ఆయన ఒక చిరునామా. కమ్యూనిస్టు విలువలకూ, త్యాగానికీ, ఆదర్శాలకూ, నిబద్ధతకూ నిలువెత్తు నిదర్శనం. ఆయన రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం.మచ్చలేనిమహానాయకుడు. విప్లవోద్యమమే ఊపిరిగా శ్వాసించి, జీవితమంతా ప్రజల కోసమే పరితపించి జనం మదిలో ప్రజా ఉద్యమ ధ్రువతారగా నిలిచి వెలిగారు. 78ఏళ్ళజీవనగమనంలో జనమే తప్ప వ్యక్తిగతం లేని అలుపెరుగని విప్లవసూరీడాయన, నేటిరాజకీయచదరంగంలోపదవుల కోసం అనేక రాజకీయ పార్టీలు మారుతూ స్వార్ధ రాజకీయాలు రాజ్యమేలుతున్న ఈ రోజుల్లో జీవి తాంతం నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చనిపోయే వరకూ కమ్యూనిస్టుగా జీవించికమ్యూనిస్టు యోధుడిగా కామ్రేడ్ అయోధ్య నిలిచారు.తనరాజకీయపయనంలో ఎన్నెన్నో అణిచివేతలు, నిర్బంధాలు గురైనా, గుండె నిబ్బరంతో తాను పట్టుకున్న ఎర్రజెండాను సమ్మున్నతంగా నిలబెట్టిన ధీశాలి. పినపాక నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తను అండగా నిలిచారు. పేదలకు భూములను పంచడంలో విశిష్ట పోరాటాలు నిర్వహించారు. నియోజకవర్గంలోభారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐని బలోపేతం చేయటంలో కీలకపాత్రపోషించారు. దశాబ్దాలకు పైగా ప్రజా పోరాట ఉద్యమాల్లో పీడిత జననేతగా వెలుగొందా రు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.తనదైన ముద్రతో ముక్కుసూటిగా అజాత శత్రువుగా, ప్రజా సమస్యలపై గళం వినిపించే నాయకుడిగా పేరొందారు. అపార రాజకీయ అనుభవంతో పినపాక నియోజకవర్గంలో రాజకీయాలను శాసించారు. కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యే లను గెలిపించడంలోను, పార్టీనివిస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. రాజకీయాలలో సుదీర్ఘ కాలం పాటు పని చేసి తన రాజకీయచతురతతో ప్రత్యర్థులని మట్టి కరిపించారు. కమ్యూనిస్టు రాజకీయాలలో భీష్మనిగా నిలిచారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా.. క్రమ శిక్షణ కు మారుపేరుగా ఎదిగారు. పేదలకు భూ పంపిణీ, అనేక ఉద్యమాల్లో ఆయన చురుగ్గా వ్యవహరించారు. అనుకోకుండా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మరణంతో ఏజెన్సీప్రజలుపోరాటల సారధి అండను కోల్పోయారు. అయోధ్యమరణవార్తతోమణుగూరు ప్రాంతంలో విషాదఛాయలు నెలకొన్నాయి. కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, అభి మానులు, ప్రజా సంఘాలు, నాయకులు శోకసంద్రం లో మునిగారు వివిధ పార్టీల నాయకులు సంతాపంప్రకటించారు.ఎర్రజెండా ముద్దుబిడ్డగా.. కమ్యూనిస్టు ఉద్యమ దివీటిగా నిలిచి, నింగికెగసిన, కామ్రేడ్ బొల్లోజు అయోధ్య చారికి అశ్రునివాళి.. వివిధ పార్టీ నాయకులు నివాళులర్పించారు.

# తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

రామగుండం ఆగస్టు 6, (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారుబుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి,కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని స్టేట్ ఫంక్షన్ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నవాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని,తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారుఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు,ఉర్దూ,హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**- సీపీఎస్ రద్దు కోసంపీఆర్టీయూ ఆధ్వర్యంలో మహాధర్నా**
**- చాగర్లముడి శ్రీధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 06 నిజం న్యూస్ ఉపాధ్యాయులసమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చాగర్లముడి శ్రీధర్ డిమాండ్ చేశారు. పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మరిపెడ మండలంలో నిర్వహించిన సభ్యత్వ నమోదులో చాగర్లముడి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయకుంటే సెప్టెంబర్ 1న పదివేల మంది ఉపాధ్యాయులతో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపా ధ్యాయులు కదిలి వచ్చి ధర్నాలో పాల్గొనాలని శ్రీధర్ కోరారు. ఆగస్టు 15వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు అవుతాయని చెప్పారు.



డీఎస్సీ 2003 వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని కోరారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్,గౌరవ అధ్యక్షులు గుగులోత్ అర్జున్ నాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బాయగాని రాంమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్బూరి సునీల్ కుమార్,మండల బాధ్యులు శ్రీను,లెనిన్, శ్రీధర్,భరత్,సురేష్,కేదారి,రవి,జహీరుద్దీన్, వెంకటేశ్వరరావు,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదాం

**- ఆగస్టు 7న ఖమ్మం లో జరిగే నిరసన ర్యాలీని జయప్రదం చేయండి..**
**- న్యూడెమోక్రసీ నేత గొర్రెపాటి రమేష్**

తిరుమలాయపాలెం ఆగస్టు 6 నిజం చెబుతాం న్యూస్,, గాజా లో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ గాజా ప్రజలకు సంఘీభావంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు ఆగస్టు 7న ఖమ్మం లో జరిగే ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పత్రిక ప్రకటనలో అన్నారు పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం గత 22 నెలలుగా మారణ హెూమాన్ని సృష్టిస్తూ పాలస్తీనా దేశ భూభాగాన్ని తమ చేతిలోకి తీసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంపు సహకారంతో పాలస్తీనా దేశంపై మారణహెూమని సృష్టిస్తుందని ముమ్మాటికీ అప్రజాస్వామీకం దేశంలో ఒక దేశం పై యుద్ధం చేయటం అది ప్రజల పైన చిన్న పిల్లల పైన యుద్ధం చేయటం సరికాదని తక్షణమే యుద్ధాన్ని ఆపి శాంతిని కోరుకోవాలని పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదామని కోరుతూ రేపు ఖమ్మంలో ప్రజాస్వామ్య మేధావులు వివిధ జెండాల ఆధ్వర్యంలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో వేలాది మందితో నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత కలెక్టరేట్ ఆఫీస్ వరకు జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందనిఈ ర్యాలీలో ప్రజలు ప్రజాస్వామ్యవాదులు బాధ్యతగా పాల్గొని పాలస్తీనా ప్రజలకు అండగా నిలబడదాం అని కోరుతున్నాం



# అక్కల్చేడ పోషమ్మ తల్లి ఆలయంలో తొలి బోనం సమర్పణ

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 6(నిజం న్యూస్) నర్సంపేట, చెన్నారావుపేట మండలం అక్కల్చేడ గ్రామంలోని ప్రసిద్ధ పోషమ్మ తల్లి ఆలయంలో జాతర కార్యక్రమం ప్రారంభోత్సవ సందర్భంగా మొదటి బోనంను పూజారి పాలడుగుల రవి ప్రజాపతి ఘనంగా సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని పోషమ్మ తల్లికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.పూజారి పాలడుగుల రవి ప్రజాపతి మాట్లాడుతూ %–% "ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా తొలిబోనం సమర్పించటం చాలా పుణ్యఫలమైందిగా భావిస్తున్నాను. గ్రామ ప్రజల క్షేమశాంతులకై తల్లిని ప్రార్థించాం," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు, యువజనులు, మహిళలు భారీగా హాజరై, జాతర ఉత్సాహాన్ని మరింత పెంచారు.



# సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా నర్సంపేట బీజేపీ నివాళి

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 6(నిజం న్యూస్) భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన చిన్నమ్మ సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.సమావేశంలో నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షుడు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో సుష్మా స్వరాజ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, మౌన ప్రర్థన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ %–%"తెలంగాణ ప్రజలకు స్వరాజ్యం సాధించి పెట్టిన మహెూన్నతులలో ఒకరు చిన్నమ్మ. తెలంగాణ ఏర్పాటులో ఆమె పోరాటం చారిత్రాత్మకం. ఆమె దేశభక్తి, నాయకత్వం ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుంది. జాతీయ స్థాయిలో ఆమె నిబద్ధత, నిర్భయంగా మాట్లాడే ధైర్యం ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుంది," అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, సుంకరి రవికుమార్, పోనుగోటి రవీంద్ర చారి, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి బట్టు మదన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్తా సంధ్య రాణి, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శి మాస్ శివ, కోశాధికారి తౌటమ్ నిశాంత్, యువమోర్చా అధ్యక్షులు తప్పేట్ల సతీష్, వేల్పుల విక్రం, పోతురాజు కార్తీక్, హర్ష వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ జాతిపితకు ఘనంగా జయంతి నివాళులు అర్పించిన బీసీ సమాజ్..

జడ్చర్ల ఆగస్ట్ 6 (నిజం చెపుతాం) ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన సందర్భంగా పద్మావతి కాలనీ లోని గ్రీన్ బెల్ట్ దగ్గర బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ మరియు వివిధ కుల సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, స్వరాష్ట్ర సాధన కోసం జీవిత మొత్తం త్యాగం చేసిన త్యాగశీలన్నారు..తెలంగాణ తొలి దశఉద్యమానికి ఊపిరి పోసి మలిదశ ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచాడని, 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి జయశంకర్ అని 1952 లో నాన్ ముల్కీ ఉద్యమంలో అలాగే సాంబార్ ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొని మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేసిన గొప్ప మహానుభావుడు జయశంకర్ అన్నారు..జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేసిన గొప్ప త్యాగశీలన్నారుఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, ఎంబీసీ నాయకులు శేఖరా చారి, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ జడ్చర్ల నియోజకవర్గం కన్వీనర్ నాగోజి తదితరులు పాల్గొన్నారు..



# బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో కాంగ్రెస్ మహాధర్నా




రామగుండం ఆగస్టు 6, (నిజం న్యూస్)ధర్నాలో..పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యేబహుజనుల హక్కుల సాధనకు కాంగ్రెస్ పార్టీ ఘనంగా ఉద్యమించింది. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగాలని, పార్లమెంటు మరియు అసెంబ్లీలో వారి హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజున, న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా చేపట్టారు.ఈ..మహాధర్నాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో..బీసీ హక్కుల కోసం గళమెత్తారు.ఈ కార్యక్రమంలో.. రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్.రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని,దేశ వ్యాప్తంగా..బీసీ ఓటర్లకు న్యాయం జరగాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు,కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్‌లు, బీసీ సంఘాల నాయకులు,ఇండియా కూటమిలో భాగమైన పార్టీ ఎంపీలు భారీగా పాల్గొన్నారు.బీసీల హక్కుల సాధన కోసం ఇది చారిత్రాత్మక దిశగా ఒక పెద్ద అడుగు అని నాయకులు అభిప్రాయపడ్డారు.దేశ రాజధానిలో బీసీల గొంతు వినిపించేలా చేసిన,కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

# భూభారతి లో భూ సమస్యలు పరిష్కారం ఎమ్మార్వో అజ్మీర కోమి

వేలేరు ఆగస్టు 6(నిజం న్యూస్ ) హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలేరు మండలం ఎమ్మార్వో అజ్మీర కోమి హాజరై భూభారతిలో భూమి సమస్యల గురించి అప్లికేషన్ పెట్టుకున్న గ్రామ ప్రజల కొన్ని అప్లికేన్లు పరిశీలించి రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారి యొక్క భూమి త్వరగా భూభారతిలో భూమి సమస్యలను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్, జూనియర్ అసిస్టెంట్ రవి, విఆర్ఏ నర్సింహులు గ్రామ రైతులు ఉన్నారు.



# కలిసి పని చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం - సమాజ వికాసానికి తోడ్పడదాం

**- నూతన ఎస్ఐ, ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడ ఐజేయూ మండల కమిటీ**

కొత్తగూడ మండల రిపోర్టర్ ఆగష్టు 6(నిజం న్యూస్కొత్తగూడలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రాజు కుమార్ మరియు ఎంపీడీవో రోజారాణిని టియు డబ్ల్యూజే (ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా టియు డబ్ల్యూజే మండల అధ్యక్షుడు షైక్ సల్మాన్ పాషా ఆధ్వర్యంలో సంఘం సభ్యులు నూతన అధికారులను శాలువాలతో సత్కరించి, పూల మొక్కలను బహుకరించారు. అనంతరం జర్నలిస్ట్ సంఘం నాయకులతో ఎస్ఐ, ఎంపీడీవో పలు అభివృద్ధి మరియు సమస్యల పరిష్కారాల అంశాలపై చర్చించారు.జర్నలిస్ట్‌లు ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే మార్గదర్శకులుగా ఉండి, శాంతి భద్రతల పరిరక్షణకు పత్రికా రంగం చేస్తున్న సహకారాన్ని సలహాలు సూచనలతో అభినందించారు. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి



మీడియా మరియు అధికార యంత్రాంగం కలిసి పనిచేయాలనేది ఈ సందర్భంగా వారి అభిప్రాయం.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శెట్టి పరుశురాం, ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసు వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజు కుమార్, శ్రీహరి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల తనిఖీ చేసిన జెడ్పి సీఈఓ

జడ్చర్ల ఆగస్ట్6, (నిజం చెపుతాం) బుధవారం వెంకట్ రెడ్డి జెడ్పి సీఈవో ఆకస్మికంగా ఆలూరు రోడ్డు ప్రక్కన ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేయడం జరిగినది శానిటేషన్, పరిసరాల పరిశుభ్రతను, నీటి వసతిని పరిశీలించడం జరిగినది. వర్షాకాలం కావున విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా ఉంటాయి కాబట్టి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మరియు సిబ్బందికి తెలియజేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో రమేష్ కౌన్సిలర్, పి హెచ్ సి డాక్టర్ మనుప్రియ ,వార్డ్ ఆఫీసర్, శానిటేషన్ వర్కర్స్, పాల్గొన్నారు



# ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జన్మదిన వేడుకలు

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 6(నిజం చెపుతాం) స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటునాగారం లో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మదినం పురస్కరించుకొని ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్ సైన్సెస్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించి, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ప్రాంత అస్తిత్వం కోసం చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. అనంతరం చరిత్ర విభాగాధిపతి సి హెచ్. వెంకటయ్య మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితమంతా ఆజన్మ బ్రహ్మచారిగా ఉండి తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని దార పోసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో ప్రధాన పాత్ర వహించారని, నీళ్లు నిధులు నియామకాల కోసం వారు చేసిన కృషిని వివరించారు. తర్వాత తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేయించారు.ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్, డి. నవీన్, డాక్టర్, పి. జ్యోతి( కోఆర్డినేటర్,) కనీస్ ఫాతిమా (ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్,) కె. సంపత్, పి. జీవవేణి, కె. రమేష్, జి. రాజశేఖర్, టి. భావన, పి. భాస్కర్, ఎం. శ్రీధర్, వి. భారతి, వి. శ్రీకాంత్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.రోహీర్ ప్రాథమికొన్నత పాఠశాలలోప్రో//కొత్తపల్లి. జయ శంకర్ 89వ జయంతి ని రోహీర్ ప్రాథమికొన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు జయ శంకర్



చిత్రపటానికి పూలమాలను అలంకరించి ఘనంగా వేడుకలు నిర్వహించినరు. ఉపాధ్యాయులు ఇర్ప బాలాజీ వారి యొక్క జీవిత చరిత్రను మరియు వారి తెలంగాణ ఉద్యమ పోరాటాని గురించి విద్యార్థులకు తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కిషన్ , బంగారు నాయుడు ,ఇర్ప బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల పై అవగాహన సదస్సు

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 06 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ఆగష్టు 11 వ తారీకు జరిగే కార్యక్రమం గురించి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంపీవో సోమ్లాల్ హాజరు అయ్యారు. డాక్టర్ రవి మాట్లాడుతూ నులిపురుగుల నివారణకు మరిపెడ మండలం పరిధిలో 1-19 సంవత్సరాలు ఉన్నా 20862మంది పిల్లలకు ఆల్బెండాజోలు టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు.నులిపురుగులు ఉన్నా పిల్లలు తరుచుగా కడుపు నొప్పి చెప్పడం, ఆకలి మందగించడం, చదువు పై శ్రద్ధ తగ్గడం,రక్త హీనత, బరువు తగ్గడం,ఎదుగుదల



లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం మంగమ్మ హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, పల్లె దవాఖాన సిబ్బంది, ఐసీడీస్ సూపెర్వైసోర్ ఉష, టీచర్స్,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# మోడీ కెసిఆర్ ల మెడలు వంచిన నల్ల చట్టాలు

**- ఆర్టీసీ ఉద్యమంలో భాగంగా నేడు కోర్టుకు హాజరైన వామపక్ష పార్టీల నేతలు**

**- అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలి బి విజయసారథి సాదుల శ్రీనివాస్ గౌని ఐలయ్య మండల వెంకన్న డిమాండ్**

మహబూబాబాద్,టౌన్ రిపోర్టర్, ఆగస్టు, 07 (నిజం చెప్తాం న్యూస్) నాడు నల్ల చట్టాలు రద్దు చేయాలని ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని చేసిన పోరాటంలో భాగంగా నేడు వామపక్ష పార్టీల నేతలు కోర్టుకు హాజరైనారు ఈ సందర్భంగా వామపక్ష పార్టీల నేతలు బి విజయ సారధి సాదుల శ్రీనివాస్ గౌని ఐలయ్య మండల వెంకన్న నువ్వు మాట్లాడుతూ నాడు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులను రోడ్డు మీద పడేసిన మోడీ చర్యలను నిరసిస్తూ దశలవారీగా ఆందోళనలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేసి చివరకు మోడీ మెడలు వంచి నల్ల చట్టాలు రద్దు చేసిన చరిత్ర వామపక్ష పార్టీలనే అన్నారు, ఆర్టీసీ కార్మికులు 100 రోజులపాటు ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే వారికి సంఘీభావంగా వామపక్ష పార్టీల నేతలు కూడా ఆందోళనలో పాల్గొన్నారని అన్నారు ఆత్మహత్యలు పాలైన ఆర్టీసీ కార్మికులకు అండదండలుగా ఉండి చివరకు నాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ మెడలు వంచి



విజయం సాధించినమని అన్నారు ఇది వాపక్ష పార్టీల విజయమని తెలిపారు ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవచూపి వామపక్ష పార్టీల నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు కోర్టుకు హాజరైన వారిలో బి అజయ్ సారధి రెడ్డినల్లు సుధాకర్ రెడ్డి గుణగంటి రాజన్న అలవాల వీరన్న హాలావత్ లింగ్యా నాయక్ జగ్గన్న పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ వరిపల్లి వెంకన్న చొప్పరి శేఖర్ కుంట ఉపేందర్ సమ్మెట రాజమౌళి గుజ్జు దేవేందర్ సామ పాపయ్య మేక వీరన్న రావుల రాజు హేమానాయక్ తదితరులు హాజరైనారు.

# ఘనంగా నిర్వహించిన జయంతి వేడుకలు

మహబూబాబాద్,ఆగస్టు, 06,టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తా%శీ% న్యూస్ )మహబూబాబాద్ పట్టణంలో బుధవారం రోజున కృష్ణవేణి పాఠశాలలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు ఈ సందర్భాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ తెలంగాణ రావడానికి ముఖ్యమైన కారకులు అంతేకాకుండా తెలంగాణ ఉద్యమం ఉద్భుతం కాకముందే 1952 లోనే తెలంగాణ కోసం ఉద్యమాలు జరుగుతూ వచ్చిన వ్యక్తి జయశంకర్ తన చిన్ననాటి నుంచే రచనలు రచిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు ప్రొఫెసర్ జయశంకర్ ఈనాడు మనలో లేకపోవడం చాలా విచారకరం, తను ఎవరిని నొప్పించే మాటలను మాట్లాడకుండా చక్కగా తన రచనలతో ఉతేజపారుచుతు ఉండేవాడు. అని కొనియాడారు. అనంతపురం పూలమాల తో



అలంకరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపల్ పురం ప్రీతి రెడ్డి పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ ఉత్పత్తుల ప్రదర్శన

**- మహిళా సంఘాల ఉత్పత్తుల స్టాల్స్ సందర్శించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

మహబూబాబాద్,ఆగస్ట్.06, టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తాం న్యూస్ )బుధవారం జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో జిల్లా కేంద్రంలోని తొర్రూరు బస్టాండ్ నందు ఏర్పాటుచేసిన ఆకాంక్ష హాట్ స్టాల్స్ సందర్శించారు ఆకాంక్షిత గంగారం మండలం లో భాగంగా ఈనెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు తొర్రూర్ బస్టాండ్ నందు వోకల్ ఫర్ లోకల్ ఆకాంక్ష హాట్ లో 20కి పైగా ప్రామాణిక సాంప్రదాయ ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకం 12 స్టాల్స్ ద్వారా ప్రదర్శించారుఇట్టి ప్రదర్శనలో మహబూబాబాద్ జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాలు, ఆదివాసి కళాకారులు, గ్రామీణ పారిశ్రామికులు తయారుచేసిన ఉత్పత్తులు ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడ మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను కొని, మహిళా సంఘాల కృషిని ప్రశంసించి వారి ఉత్పత్తులను రుచి చూశారు ఇందులో



ప్రధానంగా అడవిలో లభ్యమయ్యే ఇప్పపువ్వు ద్వారా లడ్డు తయారీ, మిల్లెట్ బిస్కెట్లు గిరిజన తేనె, చేతితో తయారయ్యే జ్యూట్ బ్యాగులు గిరిజన ఉత్పత్తులు మరియు మరెన్నో ప్రత్యేక ఉత్పత్తులు ఇట్టి ప్రదర్శనలో ప్రదర్శించారు ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మీర్జా మునవర్ బేగ్, మహబూబాబాద్ తాసిల్దార్ రాజేశ్వర్, అస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ హాల్కే, ఎంపీడీవో రఘుపతి రెడ్డి, మెప్మా పిడి విజయ మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సివిల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు యూనిఫాం డ్రెస్ మెటీరియల్స్ పంపిణీ చేసిన యాజమాన్యం

రామగుండం ఆగస్టు 6, (నిజం న్యూస్) సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని సివిల్ డిపార్ట్మెంట్ సెక్టార్ టూ నందు పని చేస్తున్న ఉద్యోగులకు సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు బుధవారం యూనిఫాం డ్రెస్ మెటీరియల్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో..సివిల్ డి.జి.ఎం వరప్రసాద్ మరియు గుర్తింపు సంఘం ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ... యూనిఫాంని తప్పనిసరిగా ధరించి విధులకు హజరు కావాలని,క్రమశిక్షణ తో విధులు నిర్వహిస్తూ, సివిల్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తేవాలని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో.. ఎస్.ఇ.వసంత్ కుమార్,సూపర్వైజర్ యుగంధర్ రెడ్డి, సూపరింటెండెంట్ ప్రవీణ్,వర్క్ ఇన్స్పెక్టర్ పూజారి శ్రీనివాస్, ఏఐటియుసి నాయకులు బిట్టి వెంకటేశ్వర్లు,అటికేటి



రాజు,మేకల లింగయ్య,సమ్మయ్య, సతీష్,మహేష్, మల్చూర్,దోరగండ్ల మల్లయ్య ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

తొర్రూరు టౌన్ ఆగస్టు 06(నిజం చెప్పుతాం) ఈరోజు తొర్రూరు డివిజన్ కేంద్రంలో శ్రావణమాసంలో బోనాల పండుగను మహిళలు ఘనంగా ముత్యాలమ్మ తల్లి కి బోనాలు సమర్పించినారు మరియు అంబేద్కర్ కాలనీ నుంచి ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గరకు ఫ్రీ ఆటో సౌకర్యం కలిగించడం వలన భక్తులు ఎంతో సంతోషంగా ఈ ముత్యాలమ్మ జరుపుకున్నారు.



# గుంచి దారుల బతుకుదెరువు మీద చర్యలు వద్దు

**- బంధం గుంచి దారుల పొట్ట కొట్టకుండా చర్యలు తీసుకోవాలి**
**- కన్యకా పరమేశ్వరి గుడి దగ్గర గుంచి దారుల ను ఆదుకోవాలి**
**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి**



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు,06( నిజం చెప్తా%శీ% న్యూస్ ) మహబూబాద్ జిల్లా కేంద్రంలోని బంధం దగ్గర గత 25 సంవత్సరాలుగా గుంజీలు వేసుకొని జీవనోపాధి కొనసాగిస్తున్న గుంచి దారుల జీవనోపాధి పోకుండా చర్యలు తీసుకోవాలని సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ డిమాండ్ చేశారు ఈరోజు బంధం గుంచి దారుల జీవనోపాధి పోకుండా మున్సిపల్ కమిషనర్ భూ యజమానులతో కలిసి సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి పరిశీలించారు అనంతరం బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ బంధం దగ్గర భూ యజమానులు ఇటీవల మున్సిపాలిటీ నుండి నోటీసులు ఇప్పించగా నోటీసులతో స్థానిక గుంచిదారులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో ధర్నా నిర్వహించడం జరిగిందని అనంతరం ఈరోజు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు సార్ గారు మరియు స్థల యజమానులు తో కలిసి గు%శీ%చి దారుల జీవనోపాధి పోకుండా ప్రత్యామ్నాయ మార్గాలు గుంచిదారులకు చూపించాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా ఇదే ప్రాంతంలో ఏళ్లకొద్దీ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని జీవనోపాధి సాగిస్తున్న కుటుంబాలను రోడ్డు మీద పడేయొద్దని వారికి ఈ ప్రాంతంలోనే ప్రత్యామ్నాయ మార్గాలు చూపించి వారిని కాపాడాలని బి అజయ్ సారధి రెడ్డి కోరారు, అదే విధంగా వాసవి కన్యకా పరమేశ్వరి గుడి దగ్గర ఇటీవల గుంచీలు తొలగించబడ్డ కార్మికుల కూడా కమిషనర్ గారికి విన్నపించడం జరిగింది అని వెంటనే వారి కూడా ప్రత్యామ్నాయ చూపించి వారి జీవనోపాధిని కూపాడతానని కమిషనర్ గారు తెలిపారు అన్నారు ఈ కార్యక్రమంలో భూ యజమానులు ముత్యం వెంకన్న నాయిని రంజిత్ రామచందర్ రెడ్డి ఆవుల వెంకన్న మైపాషా మరియు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ డి రమేష్, గుంచి దారులు వీరన్న, బిచ్చు, కోటి సర్వేష్, సుమన్, సురేష్, గోపాల్, కవిత, యూసుబ్,భద్రయ్య, పాషా వంగూరి నాగేంద్ర బాబు ఉన్నారు.

# ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



రామగుండం ఆగస్టు 6, (నిజం న్యూస్) ప్రభుత్వ వైద్యం పై ప్రజలలో నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పై,సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.టీబీ ముక్త్ భారత్,సీజనల్ వ్యాధుల నియంత్రణ అంశాలపై చర్చించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా..ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో లక్ష్యాలను నిర్దేశించుకొని లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు.ప్రతి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు.మనం తక్కువ ఇండ్లు కవర్ చేసినా నాణ్యతతో చేయాలని,నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులు నియంత్రణ కోసం అవసరమైన చర్యలు పటిష్టంగా తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషంట్ వచ్చే రోగులకు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.
మన జిల్లాలో ఎక్కడ డెంగ్యూ,మల్లేరియా కేసు వచ్చినా పరిసర ప్రాంతాల్లోని 50 ఇండ్లకు ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ అన్నారు.ఆసుపత్రిలో అవసరమైన మందులు,వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.102 వాహనాల ద్వారా,గర్భిణీ మహిళలకు సకాలంలో చెక్ అప్ జరిగేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న యంత్రాల మరమ్మత్తులు ఆగస్టు నెలాఖరు వరకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఆగస్టు 11న జరిగే నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కట్టుదిట్టంగా జరగాలని,19 సంవత్సరాల వయసు లోపు పిల్లలకు మందులు పంపిణీ చేయాలని,ఆ రోజు మిస్ అయిన పిల్లలకు ఆగస్టు 18న తప్పనిసరిగా మందు అందేలా చూడాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని,వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మొదటి కాన్పు మహిళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సబ్ సెంటర్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఎక్కువ గా ఆరోగ్య శ్రీ ఆపరేషన్ లు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సమయపాలన పాటించాలని,ఔట్ పేషెంట్ సేవలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట తప్పని సరిగా జరగాలని అన్నారు. జనరల్ మెడిసిన్ విభాగంలో పని తీరు మెరుగ్గా ఉండాలని అన్నారు.రోగులు,కుటుంబ సభ్యులతో వైద్యులు,సిబ్బంది మర్యాదతో ప్రవర్తించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల పని తీరు చాలా బాగుందని,ఇంకా మెరుగైన సేవలు అందించే సామర్థ్యం మన దగ్గర ఉందని ఆ దిశగా అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో..జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా చూడాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ అమలుపై ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులకు, బిల్లు కలెక్టర్లు మరియు పోస్టల్ డిపార్ట్మెంటకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షన్ కు అర్హత ఉన్న వారందరినీ ప్రతి నెల పెన్షన్ ఇప్పించే విధంగా కృషి చేయాలని అనహరులను గుర్తించి పెన్షన్ నుండి తొలగించాలని అలాగే ముఖచిత్రం ద్వారా పెన్షన్ ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో ముందుగా టీజీ సెర్ఫ్ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ఎం సంపత్ రావు చేయూత పెన్షన్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి డిపిఓ దేవ్ రాజ్, అదనపు డి ఆర్ డి ఓ గొట్టే శ్రీనివాస్, ములుగు మున్సిపాల్ కమీషనర్ సంపత్, టీజీ ఆన్లైన్ ప్రతినిధి రాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సెర్ప్ డిపిఎంలు, ఏ పి ఎం లు, సి సీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**- మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్**



తొర్రూరు ఆగస్టు 06(నిజం చెప్పుతాం)జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని అన్నారు.తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:బుదవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగ కలెక్టర్ 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, స్టోర్స్ రూమ్ తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలనిఉపాధ్యాయులు, వంట ఏజెన్సీనిర్వాహకులను ఆదేశించారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధారణ చేసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన సూచించారు. రోజూవారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి టేస్ట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

# దుందుభి నది చెక్ డ్యామ్ లో మహిళ మృతి

**- ప్రమాదమా లేక ఆత్మహత్యనా?**





జడ్చర్ల ఆగస్టు 6 (నిజం చెపుతాం) జడ్చర్ల మండల పరిధిలోని నెక్కొండ గ్రామ శివారులో గల దుందుభి నదిలో నిర్మించిన చెక్ డ్యామ్ లో పడి నెక్కొండ గ్రామానికి చెందిన బెల్లం జ్యోతి 32 గల్లంతయింది. దీంతో మహిళ మృతదేహం కొరకు ఫైర్ సిబ్బంది స్థానికులతో కలిసి చెక్ డ్యామ్ లో గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. నెక్కొండ గ్రామానికి చెందిన బెల్లం రామస్వామి భార్య బెల్లం జ్యోతి దుందుభి నదిలో నిర్మించిన చెక్ డ్యామ్ లోని నీటిలో గల్లంతయినట్లు అటుగా వెళుతున్న స్థానికులు గమనించారు. దీంతో ఈ విషయాన్ని జ్యోతి కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు తెలియజేయడంతో అక్కడికి చేరుకున్న గ్రామస్తులు చెక్ డ్యామ్ నీటిలో జ్యోతి కొరకు గాలింపు చేపట్టారు. త్రోవపై తలెత్తిన వివాదం.. వ్యక్తి పై దాడిఅయినా జ్యోతి ఆచూకీ లభించకపోవడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బంది గాలింపు చేపట్టి జ్యోతి మృతదేహాన్ని వెలికి తీశారు. కాగా చెక్ డ్యామ్ పక్కన మోకాలు లోతు కూడా నీరు లేవని ఇక్కడ ప్రమాదవశత్తు జారిపడ్డా కానీ మృతి చెందే అవకాశం లేదని జ్యోతి ప్రమాదవశాత్తు చెక్ డ్యామ్ లో జారీపడ్డదా..? లేక ఏ ఇతర కారణాలచేత ఆత్మహత్య చేసుకుందా.? అని పలు అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. కాగా జ్యోతికి నలుగురు మగ సంతానం ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని గాలింపు చర్యలను పర్యవేక్షించి ఈ ఘటనపై కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు"

# గాయపడినవ్యక్తిని పరామర్శించిన చైర్మన్

జడ్చర్ల ఆగస్ట్6, (నిజం చెపుతాం) బుధవారం మున్సిపాలిటీలో ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న జంగయ్యకి ప్రమాదవశాత్తు అటువైపుగా వస్తున్న వాహనం ఢీకొని అక్కడే సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది సమాచారం అందిన వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత మరియు కౌన్సిలర్ బుక్క మహేష్ కుమ్మరి రాజు చైతన్య చౌవాన్ ప్రశాంత్ రెడ్డి మహబూబ్నగర్ ఏరియా ఆసుపత్రికి వెళ్లి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించడం జరిగింది అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీలో జవాన్ గా పనిచేస్తున్న సులేమాన్ కి ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో ఈరోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ధైర్యంగా ఉండాలని కోరడం జరిగింది



# భూపాలపల్లి జిల్లాలో ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**- జయశంకర్ జయంతి సందర్భంగా 100 పడకల ఆసుపత్రిలో అన్నదానం కార్యక్రమం**

జయశంకర్ భూపాలపల్లి నిజం చెపుతాం ఆగస్టు 06: ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి భూపాలపల్లి ప్రభుత్వ 100 పడగల ఆసుపత్రిలో చైర్మన్ అయిలి మారుతి ప్రతిరోజు ఉచిత భోజనం అందజేస్తున్నారు. అలాగే ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో బుధవారం డిపిఆర్ఓ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా భోజనాన్ని హాస్పటల్ కు వచ్చినవారికి అన్నం వడ్డించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ జయశంకర్ ఫౌండేషన్ ద్వారా ప్రతిరోజు ఉచిత అన్నదానం చేయడం చాలా అభినందనీయమని, అలాగే ప్రతిరోజు ఇంతమందికి అన్నం పెట్టాలంటే చాలా ఇబ్బందులతో కూడుకున్నది కాబట్టి జయశంకర్ ఫౌండేషన్ సంస్థకు దాతలు ముందుకు వచ్చి నిధులు అందజేయాలని అలాగే నా వంతు కూడా సహాయక సహకారాలు అందజేస్తానని వారు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, జయశంకర్ ఫౌండేషన్ ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్ మరియు తదితర సభ్యులు పాల్గొన్నారు.

**ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసిన సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి...**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా భూపాలపల్లి ఏరియాలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి,సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉదయం 9 గంటలకు స్థానిక మెయిన్ రోడ్ లో గల జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ప్రారంభించారని ఏరియా అధికార అధికార ప్రతినిధి (పర్సనల్ మేనేజర్) కావూరి మారుతి తెలియజేశారు. తదుపరి జీఎం ఆఫీస్ ఆవరణలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేశారు. తర్వాత భూపాలపల్లి ఏరియాలోని అన్ని స్కూళ్లలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ బహుమతులను అన్ని స్కూలు పిల్లలకు జీఎం చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం టీ. పోషమల్లు, ఏజీఎం ఐ ఈ డి జోతి, ఏజీఎం సివిల్ రవికుమార్, డీజీఎం ఫైనాన్స్ రాజేశ్వర్, ఐ ఎన్ టి యు సి నాయకులు హుస్సేన్, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, జీఎం ఆఫీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ప్రభుత్వ ఆసుపత్రిలో డిపిఆర్ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న ఆయిలీ మారుతి

# కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- జర్నలిస్ట్ బస్సు పాసులు తెలంగాణ మొత్తం పని చేసేలా ఇవ్వాలి.**



ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బి ఆర్ఎస్ ములుగు జిల్లా నాయకుడు భూక్య జంపన్న డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన, పత్రికారంగం ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంబమని, పల్లెల్లో, పట్టణాల్లో, ఎండలో, వర్షంలోనూ కష్టపడే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం విస్మరించకూడదని అన్నారు. ప్రస్తుతం జర్నలిస్టులకు వారి సొంత జిల్లాల వరకే బస్సు పాస్ పనిచేసేలా ఇస్తున్నారు. అలా కాకుండా తెలంగాణలో ఎక్కడికైనా ప్రయాణం చేసే వీలుగా ఏ బస్సులోనైనా చెల్లుబాటు అయ్యే విధంగా బస్సు పాస్ ఇవ్వాలి.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు జర్నలిస్టులకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య బీమా, హౌసింగ్ సౌకర్యం, ప్రెస్ అక్రిడిటేషన్ సౌకర్యాల విస్తరణ వంటి వాగ్దానాలు చేసిన విషయాన్ని జంపన్న గుర్తుచేశారు. కానీ, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీల అమలుపై ఎటువంటి చర్యలు కనిపించడం లేదని విమర్శించారు."జర్నలిస్టుల కోసం వాగ్దానం చేసిన ప్రతి పథకాన్ని వెంటనే ప్రారంభించాలి. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పత్రికా ప్రతినిధులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని జంపన్న హెచ్చరించారు.

# ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 06(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ఏకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు వస్తువుల సాయికిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి జన్మదిన వేడుకల గుర్తుగా ఉప్పుతో చిత్రీకరించిన కుంభం కీర్తి చిత్రపటాన్ని ఆమెకు బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలను సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ, ఎండి.మజార్,పిట్టల బాలరాజ్,యాదగిరి గంగ శీను,ఇరపాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# తల్లిపాల వారోత్సవాలు...

గూడూరు ప్రతినిధి ఆగస్టు 06నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ లో గ్రామపంచాయతీ తల్లిపాల వారోత్సవాలు సెక్టార్ సూపర్వైజర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు మరియు తల్లిపాల విశిష్టత గురించి అలాగే పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు మరియు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్లు మరియు అంగన్వాడీ టీచర్లు మరియు గర్భిణీలు బాలింతాలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా 6 నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది



# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

రాజపేట,ఆగస్టు 6(నిజంచెపుతాం) రాజపేట మండలం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం చేపట్టిన పనులపై 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్డీవో సురేష్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు గ్రామాల్లో జరిగిన 618 పనుల పై సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో సామాజిక తనిఖీ నిర్వహించి చేపట్టిన వివిధ పనుల పై నివేదికను చదివి వినిపించారు. మండలంలో మొత్తం3,84,74,751 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలిపారు.పనుల్లో తప్పిదాలపై కొంతమంది ఫీల్డ్ అసిస్టెంట్లకు షోకాజ్ చేశారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ విజిలెన్స్ అధికారి ఉపేందర్ రెడ్డి, అసిస్టెంట్ విజలెన్స్ మేనేజర్ ఆదిత్యవర్ధన్, ఎంపీడీవో నాగవేని,ఈసి కరుణాకర్, సామాజిక తనిఖీమండల ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలి

మునుగోడు మండలం కోరటికల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సూపర్వైజర్ ఆయేషా పాతిమ బాలింతలకు గర్భిణీలకు తల్లులకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు రెండేళ్ల వరకు తల్లిపాలు తాగించాలని దీనివల్ల మానసిక శారీరక వికాసానికి దోహదం చేస్తుందని ఏఎన్ఎం సిహెచ్ పద్మ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ జి. శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు అండాలు, సుజాత, యాదమ్మ, మరియు ఆశ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు...



# ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

చందుర్తి ఆగస్టు 6(నిజం న్యూస్): తొలిదశ ఉద్యమానికి ఊపిరినిచ్చి, మలిదశ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచి, స్వరాష్ట్ర సాదన కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయులు, తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చందుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జయశంకర్ చిత్రపటానికి ఎల్లయ్య తో పాటు కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. స్వరాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన సేవలను స్మరిస్తూ జోహార్ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమానికి ఊపిరిలూధిన స్వరాష్ట్ర స్వాప్నికుడు అలుపెరుగని పోరాటయోధుడు, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజానీకం గర్వించే అభినవ గాంధీజీ జయశంకర్ సార్ అని కొనియాడారు. పుట్టుక తనది చావు తనది బతకంతా తెలంగాణది అన్నట్లు సాగిన ఆయన జీవితం ప్రతి తెలంగాణ పౌరునికి ఆదర్శనీయమన్నారు. జయశంకర్ సార్ ఆలోచనతో మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కేసీఆర్ స్వరాష్ట్రం సిద్ధించే వరకు విశ్రమించలేదని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణను అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదని కొనియాడారు. జయశంకర్ సార్ ఆశయాలను ఆలోచనలను భావితరాలకు అందించేటమే ధ్యేయంగా అహర్నిశలు తెలంగాణ అభివృద్ధికై కృషి చేసే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాకల ఎల్లయ్య తో పాటు కేడీసీసీ డైరెక్టర్ జలగం కిషన్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్లు డప్పుల అశోక్, ఏనుగుల శ్రీనివాస్, నాయకులు బైరగోని రమేష్, ఎండి ఇస్మాయిల్, గంద్ర లక్ష్మణరావు, కొమ్ము రమేష్, మార్త గంగాధర్, మాదాస్ ప్రసాద్, తొత్తల పరశురాములు, గుంటి గంగాధర్, పోతరాజు నగేష్, గాజుల సత్తయ్య, బత్తుల వంశీ, పులి మనోహర్, గొర్రె నందు, భూక్య గబ్బర్ సింగ్, ముత్యాల నరేష్, ఎండి సమీర్, చిలువేరి రవి, ఆకుల ఎల్లయ్య, అడగట్ల ఆనందం, గుజికారి సంజీవ్, గడ్డం సాయికుమార్, గొల్లపల్లి పరశురాములు, పోతురాజు తిరుపతి, బోర్ గాయ ప్రసాద్, అంబిరి రవి, తిప్పని రాజేశం, కపిల శంకర్ ముదసాని వెంకటేష్, లింగంపల్లి గంగా నరసయ్య గుడిసె గంగారెడ్డి, దొకే రాజయ్య, తదితరులు పాల్గొన్నారు



# కిష్టాపురంలో తల్లిపాల వారోత్సవాలు

మునుగోడు ఆగష్టు 06 (నిజం న్యూస్): మునుగోడు మండలం కిష్టాపురం
గ్రామ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తాయి బిడ్డ పుట్టిన అరగంటలోపు తల్లిపాలు పట్టిస్తే బిడ్డకు ఒక వరంగా పనిచేస్తాయని తల్లులకు చెప్పారు.తల్లిపాలు ఎన్నో పోషక విలువలు కలిగి ఉంటాయని పోత పాల కంటే తల్లిపాలు తాగితే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంతో రోగనిరోధక శక్తితో పెరుగుతారని తల్లులకు సూచించారు.బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు తప్ప ఏ ఇతర ఆహారం పెట్టకూడదని ఏడవ నెల నుండి తల్లిపాలు కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారం అందించాలని రెండు సంవత్సరాల వరకు తప్పనిసరిగా తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ మంజుల, సుజాత ఏఎన్ఎం పద్మ ,రాధ, ఆశా కార్యకర్త ధనలక్ష్మి, గర్భిణీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు...



# చందుర్తి మండలంలో తల్లిపాల వారోత్సవాలు

చందుర్తి ఆగస్టు 6 (నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం తో పాటు మర్రిగడ్డ, బండపల్లి, మూడపెల్లి, మల్యాల, దేవుని తండా గ్రామాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు, కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు బాలింతలకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు, ముర్రుపాలు అప్పటి ఇస్తే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న సేవల గురించి వివరించరు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాళ్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలి

మునుగోడు ఆగష్టు 06 (నిజం న్యూస్): మునుగోడు మండలం కోరటికల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సూపర్వైజర్ ఆయేషా పాతిమ బాలింతలకు గర్భిణీలకు తల్లులకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు రెండేళ్ల వరకు తల్లిపాలు తాగించాలని దీనివల్ల మానసిక శారీరక వికాసానికి దోహదం చేస్తుందని ఏఎన్ఎం సిహెచ్ పద్మ వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ జి. శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు అండాలు, సుజాత, యాదమ్మ, మరియు ఆశ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు...



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎల్లయ్య

చందుర్తి ఆగస్టు 6(నిజం న్యూస్): చందుర్తి మండలం జోగాపూర్ (గుడిపేట) గ్రామానికి చెందిన అమరబండ లాస్య కు మంజూరైన ₹ 22000/- సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఏనుగల్ గ్రామానికి చెందిన మాదాసు రమాదేవికి మంజూరైన ₹ 18,500/- సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎల్లయ్య అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మీ ఆకల పరిసరాములు నాయకులు కుసుంబా జనార్ధన్, మాదాసు ప్రసాద్, గుంటి గంగాధర్, గొల్లపల్లి పరిసరాములు, ఎండి సమీర్, మారుపాక సతీష్, అమరబండ వీరేశం అమరబండ మల్లేశం, గరిడే రాజేశం, ముద్రకోల వెంకటేశం, అమరబండ శ్రీనివాస్, మాదాసు స్వామి, తదితరులు పాల్గొన్నారు



# ఎస్సీ ఎస్టీ మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ యాంత్రికరణ పనిముట్లు

మునుగోడు ఆగష్టు 06 (నిజం న్యూస్): మునుగోడు మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ మునుగోడు రైతులకు తెలియజేయునది ఏమనగా సమం పథకం కింద వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు ఎస్సీ, ఎస్టీ,మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీతోను ఇతరులకు 40% సబ్సిడీతోను అందుబాటులో కలవు.కావున ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోగలరు. కావలసిన పత్రాలు:1. దరఖాస్తు ఫారం2. భూమి పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ 3.ఆధార్ కార్డు జిరాక్స్ 4.బ్యాంక్ అకౌంట్ జిరాక్స్5. %=జ% జిరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పరికరాలకు మాత్రమే) అందుబాటులో ఉన్న వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు

1.పవర్ న్యాప్ సాక్ స్ప్రేయర్: జనరల్ -27 ఎస్సీ-6 ఎస్టీ-2
2.బ్యాటరీ/ మ్యానువల్లి ఆపరేటడ్ స్ప్రేయర్:జనరల్ -211 ఎస్సీ-47 ఎస్టీ-20
3. రోటవేటర్:జనరల్ -12 ఎస్సీ-3 ఎస్టీ-1
4. సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్:జనరల్ - 3 ఎస్సీ-1
5. డిస్క్ హేరో/ కల్టివేటర్ ఎంబి ప్లవ్ /కేజ్:జనరల్ -12 ఎస్సీ-3
6. బండ్ ఫార్మర్ నాన్ పిటిఓ:జనరల్ -1
7. బండ్ ఫార్మర్ పిటిఓ: జనరల్-1
8. పవర్ వీడర్:జనరల్ -2 ఎస్సీ-1
9. బ్రష్ కట్టర్:జనరల్ -2 ఎస్సీ-1
10. పవర్ టిల్లర్:జనరల్ -2 ఎస్సీ-1
11. మేజ్ షెల్లర్:జనరల్ -1
12. స్ట్రాబెలర్:జనరల్ -3 ఎస్సీ-1

దరఖాస్తు చేసుకోవడానికి
చివరి తేదీ:ఆగస్టు 14 2025.
పూర్తి వివరాలకు మీ వ్యవసాయ విస్తరణ అధికారి ని లేదా మండల వ్యవసాయ అధికారి ని సంప్రదించగలరు.

# ఘనంగా పసుల వెంకన్న జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట ఆగస్టు 6(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో అధికార ప్రతినిధి పసుల వెంకటి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతగిరి వినయ్ కుమార్, పుట్ట రవి,లక్ష్మణ్, శోభరణి,జమాల్,అంతగిరి, రజనీకాంత్,జెట్టి మల్లేశం,మామిడి నరేష్,మంద రాజు,మంద అనిల్,కాసుపాక రమేష్, కాసుపాక సురేష్,ఆనంద్, అనిల్, ఆంజినేయులు, విలేకరులు సలీం, కృష్ణ కాంత్, పైడి రాజు, వడ్డీక అనిల్ పాల్గొన్నారు.బి

# వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ



కాకినాడ, ఆగస్టు 6 (ప్రతినిధి): రమణయ్యపేట అడబాల ట్రస్టు కార్యాలయంలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ తన పుట్టినరోజు ను పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జన్మదినోత్సవాన్ని ఆడంబరంగా జరుపుకునే స్థోమత ఉన్నా కూడా పేద కుటుంబాలకు చెందిన వృద్ధుల సమక్షంలో జరుపుకోవాలనే తలంపుతో తన పుట్టినరోజును జరుపుకుంటున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ సేవా తత్పరత అభినందనీయమన్నారు. వారి పూర్వికులు నుండి కుటుంబమంతా సేవా తత్పరతతో కొనసాగడం అభినందనీయమన్నారు .ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ.కృష్ణమోహన్ లు డా.అడ్డాల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డా.అడ్డాల సత్యనారాయణ- జానకిరామ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.నగేష్ , బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025



కాకినాడ, ఆగస్ట్ 6 (నిజం ప్రతినిధి)మంగళవారం జరిగిన మ్యాచ్ వివరాలు ప్రకారం, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళ జాతీయ ఛాంపియన్ షిప్ -2025 లో భాగంగా మంగళవారం కాకినాడ క్రీడ మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లోని ఆరు మ్యాచులు జరిగాయి. పుదుచ్చేరి వెర్సెస్ ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఉత్తరాఖండ్ 11-0తో విజయం సాధించింది. తమిళనాడు వెర్సెస్ ఢిల్లీ జట్ల మధ్య జరిగిన మ్యాచులో 3-3 స్కోర్ నమోదు కావడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. చండీగర్ వెర్సెస్ మధ్యప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో మధ్యప్రదేశ్ 5-0తో విజయం సాధించింది. హర్యానా వెర్సెస్ బెంగాల్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో హర్యానా 7-1 తో విజయం సాధించింది. కర్ణాటక వెర్సెస్ జార ండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో జార ండ్ 2-0 తో విజయం సాధించింది. ఒడిస్సా వెర్సెస్ ఆంధ్రప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఒడిస్సా 3-1 తేడాతో విజయం సాధించింది.మంగళవారం జరిగిన మ్యాచులకు రాష్ట్ర హాకీ సంఘ కార్యదర్శి హర్షవర్ధన్, సంయుక్త కార్యదర్శి వి రవిరాజు, కోశాధికారి పి.తామస్ పీటర్, భవాని శంకర్, పర్యవేక్షించారు.

# అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోతే ఎలా?- ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి



ఆదోని ఆగస్టు 06 (నిజం న్యూస్) వర్షం కారణంగా జలమయమైన రోడ్లను పరిశీలన చేస్తున్న సందర్భంగా మున్సిపల్ అధికారులు వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోకపోతే ఇలాంటి భయంకరమైన పరిస్థితులు పునరావృతం అవుతాయని అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ వర్షం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని చాలా కాలనీలో ఇళ్లలోకి నీరు చేరాయని వాటిని తొలగించేందుకు మునిసిపల్ అధికారులు శ్రామికులను తయారు చేసి ఉంచారని ఇబ్బంది పడుతున్న ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే వెంటనే అధికారులు స్పందించి ఇళ్లలోని నీటిని బయటికి తోడేసేందుకు రెడీగా ఉన్నారని దయచేసి ప్రజలు ఇలాంటి కార్యక్రమాన్ని ఉపయోగి%శీ%చుకోవాలన్నారు, అలాగే ఇళ్లలోకి నీరు చేరడం వల్ల రేషన్ పాడైపోయిన వారికి ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని అలాగే పూర్తిగా ఇల్లు పడిపోయిన వారికి హౌసింగ్ అధికారులతో మాట్లాడి ఇల్లు నిర్మించేందుకు వారితో సమావేశం అవుతామని తెలియజేశారు, ఆదోని పాత ఓవర్ బ్రిడ్జ్ మీద అనేక రకాల రిపేర్లు ఉన్నాయని గుంతలు పడిపోవడం అలాగే పక్క గోడలు పడిపోయి ఉండడం లాంటి పరిస్థితులున్నాయని దీని స్థానంలో కొత్త బ్రిడ్జి ప్రతిపాదనకు 86 కోట్లు అవసరమవుతాయని ఈ విషయాన్ని కేంద్ర మంత్రులతో మాట్లాడతానని అంతలోపు ఆదోనిలో కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ ను పూర్తి చేసి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా అటువైపు వెళితే అప్పుడు ఈ బ్రిడ్జిని నిర్మించడానికి అనుకూలంగా ఉంటుందని తెలియజేశారు.కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ సత్య నారాయణ,డి ఈ లు రామూర్తి,గోపీనాథ్,ఆర్ అండ్ బీ అధికారులు, %చీఎ% అధికారులు పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఇంట్లో పోలీసుల విస్తృత సోదాలు

కేరళలో తీవ్ర కలకలం రేపిన ఓ ఘటనలో, రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఇంటి ఆవరణలో కాలిన స్థితిలో ఉన్న పుర్రె, పదికి పైగా ఎముకల భాగాలను పోలీసులు కనుగొన్నారు. ఓ మహిళ అదృశ్యం కేసు విచారణలో భాగంగా చేపట్టిన ఈ తవ్వకాల్లో బయటపడిన భయానక దృశ్యాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. అలప్పుజా జిల్లా చెర్తలకు సమీపంలోని పల్లిప్పురంలో నివసించే సీఎం సెబాస్టియన్ (68) అనే రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ఎట్టమనూర్‌కు చెందిన జైన్ మాథ్యూ అలియాస్ జైనమ్మ (65) అనే మహిళ అదృశ్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు, విచారణలో భాగంగా సెబాస్టియన్ ఇంటి వద్ద సోదాలు చేపట్టారు. గత నెల 28న జరిపిన తవ్వకాల్లో ఓ పుర్రె, తొడ ఎముక, కత్తిరించిన దంతం లభ్యమయ్యాయి. సోమవారం అదే ప్రాంతంలో మరోసారి తవ్వకాలు జరపగా, పదికి పైగా కాలిన ఎముకల ముక్కలు దొరికాయి.

# దళితులపై కూటమి హయాంలో పెరిగిన దాడులు

**- లిక్కర్ స్కామ్లో అందరూ జైలుకే**
**- ఖనిజాల అప్పగింత కోసం ఆదివాసీలపై అరాచకం**
**- బీజేపీ హయాంలో 14.50 లక్షల కోట్ల రుణ మాఫీలో లక్ష కోట్ల అవినీతి**
**- ఈవీఎం ట్యాంపరింగ్ల వల్లే బీజేపీ విజయం**
**- 2029లో కేంద్రంలో కాంగ్రెస్ విజయం ఖాయం**
**బి సిడబ్లుసి మాజీ సభ్యుడు, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 6: -రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని వాటిని అరికట్టక పోగా నష్టం కలిగించే విధంగా ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యూసి మాజీ సభ్యుడు చింతా మోహన్ విమర్శించారు. అలాగే చత్తీస్గడ్, అరకు ప్రాంతాల మధ్య ఉన్న అటవీ ప్రాంతంలో సంపద, ఖనిజాలను కేంద్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అప్పగించేందుకు ఆదివాసీలను అనేక రకాలుగా హింసించి చంపుతోందని కొందరికి పురుషాంగాన్ని కూడా తొలగించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో మద్యం పాలసీ విధానంలో కోట్లాది రూపాయలు అవినీతి జరిగిందని వారిలో ఉన్న ప్రతి ఒక్కరు జైలుకి వెళ్ళడం ఖాయమన్నారు. అలాగే బీజేపీ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్ల కాలంలో పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు అప్పులు 14 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిందని ఈ రుణమాఫీ వల్ల బీజేపీ పెద్దలకు లక్ష కోట్ల రూపాయల అవినీతి జరిగిందన్నారు. 2014, 2019, 2024లలో జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేంద్రంలో అధికారంనకు వచ్చేందుకు ఈవీఎంలను ట్యాంపరింగ్లను చేసిందని చింతా మోహన్ చెప్పారు. బుధవారం చింతా మోహన్ కాకినాడలోని ఓ హొటల్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు దళితులను విడగొట్టి వారితో ఆట్లాడుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు పెరిగిపోయానని టీటీడీ దేవస్థానంలో దళిత ఉద్యోగులు, దళిత అధికారులను తొలగించడమే కాకుండా అందులో ఉన్న అంగళ్లలో దళితులకు దుకాణాల కేటాయించలేదన్నారు. అలాగే వర్గీకరణ పేరుతో దళితులను విడగొట్టి వారిలో వైషమ్యాలను రెచ్చగొట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు అతను సొంత నియోజకవర్గం కుప్పంలో అభివృద్ధి అనేది లేదని అక్కడ అరాచకం రాజ్యమేలుతోందని ఒక మహిళను చెట్టుకు కట్టిన పరిస్థితి చూస్తే అరాచక రాజ్యంగా కుప్పం తయారయిందన్నారు. హైదరాబాదును నేనే నిర్మించానని చెప్పుకున్న చంద్రబాబు కుప్పంకు ఏ అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు. హైదరాబాదును అభివృద్ధి చేసింది చంద్రబాబు వల్ల కాదని అక్కడ ఉన్న పరిస్థితులు కారణమేగాక అభివృద్ధికి మాజీ ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ అవలంబించిన విధానాలు వల్లే హైదరాబాద్ జాతీ స్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో బ్యాంకింగ్ స్కాములు బాగా పెరిగిపోయాయని గడచిన 11 ఏళ్లలో 100 కోట్లు పైబడి బకాయి పడిన పారిశ్రామికవేత్తలకు 14.50 లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ కోసం బ్యాంకు ఖాతాలో నిల్వ ఉంచుకున్న పేదల ఖాతాలపై పన్నువేసిందన్నారు. బీజేపీ తొలి నుండి ఈవీఎం ట్యాంపరింగ్లను చేసి గెలుస్తుందని ఈ విషయాన్ని తాను నిరూపించిన సంగతిని మోహన్ గుర్తు చేశారు. 2014లో సుమారు 114 సీట్లలో బీజేపీ ట్యాంపరింగ్ చేసి గెలిచినట్లుగా తాను చెప్పానన్నారు. గత



ప్రభుత్వం మద్యం కుంభకోణంలో వేలాది కోట్లు చేతులు మారాయని ఆ మద్యం ముడుపుల్లో ఉన్న ప్రతి ఒక్కరు జైలుకెళ్లడం ఖాయమన్నారు. ప్రతి కొనుగోలుపై జిఎస్టి వసూలు చేసే ప్రభుత్వాలు మద్యం కొనుగోలుకు జగన్ ప్రభుత్వం నగదు తీసుకోవడం ఏమిటంటే మోహన్ ప్రశ్నించారు. మద్యం కుంభకోణంనకు గతంలో అవినీతికి పాల్పడిన జయలలిత, కేజ్రీవాల్, కవితలు జైలుకెల్లారని ఇప్పుడు జగన్ జైలుకి వెళ్ళడం ఖాయమన్నారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రైతులు సంతోషంగా భూమి ఇవ్వలేదని వారిని బెదిరింపు చర్యలు చేసి భూములు సేకరించారన్నారు. రాజధానికి వెయ్యి ఎకరాలు సరిపోతుందని ఆయన చెప్పారు. రాజధాని ప్రాంతంలో కొద్దిగా గొయ్యి తవ్వితే నీరు వస్తుందని అందువల్ల రాజధాని ఏర్పాటు విషయంలో చంద్రబాబు పునరాలోచించుకోవాలని సూచించారు. 2029 ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఇప్పటికే పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్లో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారని మోహన్ అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీలు మైనార్టీలకు ప్రజలకు ఓటమి ప్రభుత్వం అన్యాయం చేస్తుందని చింతా మోహన్ చెప్పారు. ఈ సమావేశంలో కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... ఆగస్టు 6..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురం మండలం ద్రాక్షారామ గ్రామంలో మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీ కృష్ణ ఆధ్వర్యంలో పార్టీ ఆదేశానుసారం డా:బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగ"అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, అనకాపల్లి జిల్లా బీజేపీ ఇంచార్జి కర్రి చిట్టిబాబు,హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావు,పెయ్యల రాంబాబు పాల్గొన్నారు.ప్రధాన కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ... ప్రధాని మోడీ పిలుపు మేరకు ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ ఇంటా జాతీయ పతాకాన్ని ఎగురవేయ్యాలని తెలియజేస్తూ తద్వారా ప్రతీ భారతీయుడు దేశభక్తిని చాటుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి మండల అద్యక్షులు ఆకేటి శ్రీ కృష్ణ, హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు నూతనంగా



ఎన్నికైన జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు,కార్యవర్గ సభ్యులు వాద్రేవు వెంకటరావులతో పాటుగా అనకాపల్లి జిల్లా బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబును ఘనంగా సత్కరించారు.

# విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై ప్రత్యేక సెమినార్

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్టు 06 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక సెమినార్ ను వై చైతన్య మురళి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాకినాడ వారు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకువ్యక్తిత్వ వికాసము మరియు చదువుపై ఏకాగ్రత చదివిన అంశాలు ఎక్కువ కాలం గుర్తుంచుకొనుటకు చదువు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు ఆహ్లాదకరముగా వివరించినారు బాల్య వివాహములను నిర్మూలించాలని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుట గురించి తెలియజేసినారు విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసము మరియు పర్యావరణం పై వివిధ ప్రశ్నలు అడిగి వారికి బహుమతులు ప్రధానం చేసారు ఈ కార్యక్రమంలో శ్రీమతి డి సుధా ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ రంగంపేట వారు మరియు సిబ్బంది ప్రధానోపాధ్యాయులు శ్రీ పప్పు శ్రీనివాసరెడ్డి,స్టాఫ్ సెక్రటరీ తమలంపూడి ఈశ్వరరెడ్డి మరియు పాఠశాల సిబ్బంది అందరూ పాల్గొన్నారు



# మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై కేసులు






**- ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ**
**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 06 (నిజం చెపుతాం)సోమవారం వనపర్తి జిల్లాలోని ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇచ్చిన వాహన యజమానులపై కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు. అదేవిధంగా గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి తెలియజేశారు. అలాగే పుస్తక పఠనం అలవాటుచేసుకొని మహనీయుల జీవిత చరిత్రలు చందమామ కథలు, పంచతంత్రం మరియు బేతాళ విక్రమార్క పుస్తకాలను చదవాలని సూచించారు మరియు పోక్సో యాక్ట్, బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిషేధ చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏం. రఘు పాఠశాల ఎం.ఈ. ఓ బాలరాజు, ప్రధానోపాధ్యాయులు స్వప్న, కృష్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని గారు ఆత్మకూరులోని భవితా సెంటర్ ని సందర్శించి సెంటర్లో ఉన్న విద్యార్థులకు ఆధార్ కార్డ్స్ మరియు యు. టి.ఐ.డి కార్డ్స్ ఉన్నాయా అని వివరాలు తెలుసుకున్నారు మరియు ఉపాధ్యాయునికి సూచనలు సలహాలను ఇచ్చారు

## ఎదుల తహసీల్దార్ కార్యాలయాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**- అదనపు కలెక్టర్ బీమా నాయక్**

ఏదుల మండలం (నిజం చెప్పుతాం రిపోటర్) ఆగస్టు 06భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్ ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ ఎదుల మండలాల తహసీల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి ఫైళ్లను, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. తిరస్కరించిన దరఖాస్తులను మరోసారి క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రికార్డు రూమ్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్ రికార్డుల నిర్వహణ, భద్రపరచడం సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్‌కి సూచించారు. ముందు పర్యటన అనంతరం ఎదుల తహసీల్దార్ కార్యాలయానికి తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎదుల తహసీల్దార్ మల్లికార్జున్, డి.టి తిలక్ తదితరులు అదనపు కలెక్టర్

## తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్





ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు 6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.బుదవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపట్టానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు.ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సూపర్ ఇండెంట్ మంజుల, శివకుమార్ , మాధవి, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అధిగమించిన నూతన శకం



**- మత్స్యకారుల జీవితాల్లో భరోసా ఎంపీ సానా సతీష్ బాబు ప్రశ్నకు పార్లమెంట్ లో సమాధానం.**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్ట్ 6:- రాజ్యసభలో ఎంపీ శ్రీ సాన సతీష్ బాబు అడిగిన ప్రశ్నకు స్పందనగా కేంద్ర మత్స్యశాఖ మంత్రి కీలక విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చేపలవేట మత్స్యకారుల సంక్షేమం, భద్రత కోసం చేపట్టిన చర్యలపై వివరించారు.ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ( పి ఎం ఎం ఎస్ వై ) కింద గైస్ ( జి ఏ ఐ ఎస్ ) బీమా పథకాన్ని 2025%-%26లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొదటిసారిగా అమలు చేయనుంది. ముఖ్యంగా ఇది శ్రీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఈ బీమా పథకం అమలుపై ఎలాంటి ఆసక్తి చూపలేదు. ఫలితంగా లక్షలాది మత్స్య కుటుంబాలు నష్టపోయాయి.ఈ బీమా కింద మొత్తం 2,58,515 మంది మత్స్యకారులకు ₹20.76 కోట్లు ప్రీమియంతో బీమా కల్పించనున్నారు. మరణం లేదా సంపూర్ణ వైకల్యానికి ₹5 లక్షలు,అంగ వైకల్యానికి ₹2.5 లక్షలు పరిహారం లభించనుంది. దీని కోసం లబ్ధిదారుల నుంచి ఎటువంటి ప్రీమియం ఇవ్వనవసరం లేదు.

# లోక్ అదాలత్ లో కక్షిదారులు కేసులను రాజీ చేసుకోవాలి

**- శ్రీమతి వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 06 (నిజం చెపుతాం)లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు పాత కేసులను రాజీ చేసుకోవాలని శ్రీమతి వి. రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు బుధవారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో న్యాయమూర్తులు, పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు లాడ్స్ కౌన్సిల్స్ తో సమావేశం జరిగింది. జాతీయ లోక్ అదాలత్ సమావేశం 13.09.2025 నాడు నిర్వహించబోయే జాతీయ లోకదాలత్ సందర్భంగా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి గారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కాంపౌండబుల్ క్రిమినల్ కేసులను రాజీ చేసుకునే విధంగా పోలీస్ అధికారులు కక్షిదారులతో మాట్లాడి కేసులను రాజీపరచాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కళార్చన, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కవిత , ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కార్తీక్ , డిస్ట్రిక్ట్ సూపర్డెంట్ పోలీస్ వెంకటేశ్వరరావు మరియు జిల్లాలోని పోలీస్ అధికారులు, సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఉద్యమించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 06 (నిజం చెపుతాం)జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,ప్రొఫెసర్.జయశంకర్ 94వ జయంతి సందర్భంగా నేడు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విగ్రహానికి పూలమాలు సమర్పించి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి విద్యార్థిగా ముల్కీ ఉద్యమములో ,1969 ఉద్యమములో ఉద్యమపంతులుగా తదనంతరం తెలంగాణ ఉద్యమ నిప్పురవ్వని ఆరిపోకుండా మూడు దశాబ్దాల పాటు రాష్ట అభిలాషను సజీవంగా ఉంచిన కర్మయోగి,నిస్వార్థ,నిరాడంబర,విశ్వమానవ తేజోమూర్తి కె.సి.ఆర్ ప్రారంభించిన మలిదశ తెలంగాణ ఉద్యమానికి





దశాబ్దంపైగా సైదాంతికంగా ఊపిరులూదిన తెలంగాణ జ్ఞాన శిఖరం ఆచార్య జయశంకర్ సార్ అని కొనియాడారు. మాజీ మంత్రి వెంట గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్,పరంజ్యోతి, గులాం ఖాదర్, రఘువర్ధన్ రెడ్డి, జాత్రు నాయక్, మాధవ రెడ్డి,నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్,

# జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి





**- కృత్రిమ కొరతలు సృష్టిస్తే కఠిన చర్యలు**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 06 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని కిసాన్ మిత్ర ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు.యూరియా నిలువలు, డి. ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు.అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డిఎపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.

# జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 06 (నిజం చెపుతాం) బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొని నివాళులు అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం అహర్నిశలు పాటుపడిన గొప్పవ్యక్తి జయశంకర్ అని కొనియాడారు. స్వరాష్ట్ర ఏర్పాటే ఏకైక లక్ష్యంగా తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు.కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ కీమ్యా యానాయక్ ని కలిసిన గిరిజన సేవా సంఘం నాయకులు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 06 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లాకు నూతనంగా వచ్చిన జాయింట్ కలెక్టర్ కీమ్యా యానాయక్ సార్ ని వనపర్తి జిల్లా గిరిజన సేవా సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.గిరిజన సేవా సంగం అధ్యక్షులు చంద్రనాయక్, ఉపాధ్యక్షులు నారాయణ నాయక్, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ నాయక్, ముఖ్య సలహాదారుడు జాతృనాయక్,రాజు నాయక్, రామ్ జి నాయక్,గోవిందు నాయక్,సుమన్ నాయక్,రాజు నాయక్

